కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 2 జూన్ 2025

సంపుటి: 15, సంచిక: 57, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


చొరబాటుదారుల మద్దతుతోనే

## మమత ప్రభుత్వం

ముస్లిం ఓట్ల కోసమే ఆపరేషన్ సింధూర్‌పై విమర్శలు

ముఖ్యమంత్రి మమతపై అమిత్ షా ఫైర్



2

జీహెచ్ఎంసీలో

## టెండర్ల మాయా జాలం!

సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ బహిరంగ కవిత లేఖ



2

# ఏ సెంటరుకు... వస్తారో చెప్పండి

12 ఏళ్ల మోడీ పాలనపై చర్చకు సిద్ధం

12 నెలల కాంగ్రెస్ పాలనపైనా చర్చకు సవాల్

కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్చకు సిద్ధమా

12 ఏళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు ఏవి..!

ఒక్కొక్కరికి 15 లక్షలు ఇస్తామన్న డబ్బులు ఇచ్చారా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ జూన్ 1 (నిఘా న్యూస్)

మోదీ 12 ఏళ్ల పాలన, మా 12 నెలల పాలనపై చర్చకు సిద్ధమా అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రూ.15 లక్షలు పంచుతామన్న మోదీ ఒక్కరికైనా ఇచ్చారా అని నిలదీత. పన్నెండేళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా అని ప్రశ్న. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలన, తెలంగాణలో కాంగ్రెస్ 12 నెలల పాలనపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్చకు సిద్ధమా అని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సవాల్ చేశారు. ఏ సెంటర్ అయినా, ఎప్పుడైనా, తాను, దామోదర రాజనర్సింహ వస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో, లోక్ సభ ఎన్నికల సమయంలో మోదీ ఇచ్చిన హామీలపై చర్చించుదామని ఆయన అన్నారు. అధికారంలోకి వస్తే విదేశాల్లోని నల్లధనం తీసుకొచ్చి దేశంలోని పేదలకు పంచుతానని నరేంద్ర మోదీ అధికారంలోకి రాక ముందు చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్కరి ఖాతాలలో అయినా వేశారా అని నిలదీశారు. పైగా ..మిగతా 2లో



కాంగ్రెస్ ప్రభుత్వంలో

## అవినీతి వికేంద్రీకరణ


కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

దేశ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని కేంద్రమంత్రి

కాంగ్రెస్ పార్టీకి సవాల్

హైదరాబాద్ జూన్ 1 (నిఘా న్యూస్)

దేశ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీకి సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, భాజపా ప్రభుత్వానికి నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పదాధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ..మిగతా 2లో



దేశంలో 3,758కి చేరిన

## కరోనా కేసులు

ఇన్ఫెక్షన్ తీవ్రత తక్కువే.. అయినా అప్రమత్తంగా ఉండాలి: ఐసీఎంఆర్

న్యూఢిల్లీ జూన్ 1 (నిఘా న్యూస్)

దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం జూన్ 1న ఉదయం 8గంటల వరకు దేశ వ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,758కి పెరిగింది. వీటిలో అత్యధికంగా కేరళలోనే 1400 కేసులు ఉండగా ..మిగతా 2లో



## నేటి నుండి విత్తన పంపిణీ షురూ

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్ జూన్ 1 (నిఘా న్యూస్)

రైతులకు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి శుభవార్త చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుంచి విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో ..మిగతా 2లో

మంత్రి కొండా సురేఖపై

## మీనాక్షి ఆరా!

మంత్రి కొండా శైలిపై ఇంచార్జి మీనాక్షి ఆరా

నియోజకవర్గం ఇంఛార్జిలతో వరసగా భేటీ అవుతున్న తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్



హైదరాబాద్ జూన్ 1 (నిఘా న్యూస్)

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పార్టీని సెట్ రైట్‌చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఆమె వరుసగా సమావేశాలు నిర్వహించడంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరితో ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు. ఈనేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఓల్డ్‌ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో వరంగల్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి లోని ఎమ్మెల్యేలు, ..మిగతా 2లో

ఉగ్రవాదులతో చర్చలకు

## సిద్ధమైన కేంద్రం

ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను హతమరుస్తుంది

శాంతి చర్చలతోనే లక్షలు సమస్యకు పరిష్కారం

తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్

2

ఏడాది పాలనలో మూడు లక్షల మంది

## పొట్ట కొట్టిన బాబు

రేషన్ డోర్ డెలివరీ వారిని స్మగ్లర్లు అనడం దారుణం

ప్రజలకు అందుతున్న సేవలపై చంద్రబాబుకు కక్ష

వైసిపి మాజీ ముఖ్యమంత్రి జగన్



అమరావతి జూన్ 1 (నిఘా న్యూస్)

వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇంటికే అందుతున్న సేవలపై చంద్రబాబు కక్ష సాధిస్తున్నారని, ముఖ్యంగా రేషన్ డోర్ డెలివరీ విధానాన్ని రద్దు చేసి పేదలకు మళ్లీ కష్టాలు తెస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం అంటే మంచి మనసుతో ప్రజల ..మిగతా 2లో

## రష్యాపై ఉక్రెయిన్ దాడి

40కి పైగా రష్యన్ బాంబర్ ప్లేన్స్ ధ్వంసం

రష్యా దాడిలో 12 మంది ఉక్రెయిన్ సైనికులు మృతి



చరిత్రను చెరిపేస్తున్న

## బంగ్లా ప్రభుత్వం

కరెన్సీ నోట్లపై నుంచి "జాతిపిత" ఫోటోని తీసేసిన యూనస్ సర్కార్

బంగ్లాదేశ్ జూన్ 1:

బంగ్లాదేశ్ నెమ్మదిగా తన చరిత్రను మరిచి పోతోంది. పాకిస్తాన్ నుంచి స్వాతంత్ర్యం సాధించడానికి కారణమైన షేక్ ముజిబుర్ రెహమాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి బంగ్లాదేశ్‌లోని మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ చర్యల్లో భాగంగానే బంగ్లాదేశ్ తన కరెన్సీ నోట్లపై జాతి పితగా పేరుగాంచిన ..మిగతా 2లో

శ్రీకాళహస్తిలో ఉచిత సేవకులకు

## ఈవో అన్యాయం

ఉచిత సేవకులకు కోర్టు ఆదేశాలతో వేతనాలు

ఉచిత సేవకుల స్థానంలో కొత్త వారి పేర్లను కలుపుతున్న దేవస్థానం

మాజీ ఎమ్మెల్యే ఎస్వీ నాయుడుకు సేవకుల ఫిర్యాదు



2

ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలకు

## 32 మంది మృతి

హిమాచల్ ప్రదేశ్ జూన్ 1 (నిఘా న్యూస్)

నైరుతి రుతుపవనాలు ముందస్తు రాకతో ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అక్కడ మెరుపు వరదలు సంభవించి, కొండచరియలు విరిగిపడి 24 గంటల్లో కనీసం 32 మంది ప్రాణాలు కోల్పోయారు. అరుణాచల్ ప్రదేశ్, అసోంలోనే 14 మంది మృతి చెందారు. అసోం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మణిపూర్, మిజోరాం రాష్ట్రాలు ఈ విపత్తుతో ..మిగతా 2లో



# మంత్రి కొండా సురేఖపై మీనాక్షి ఆరా!

మొదటి పేజీ తరువాయి...

ఆయా పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జిలతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా మీనాక్షి నటరాజన్ మంత్రి కొండా సురేఖతో పర్సనల్‌గా వన్‌టు వన్‌సమావేశాన్ని నిర్వహించారు. గడిచిన కొద్దిరోజులుగా వరంగల్ జిల్లాలో ఆ వరంగల్‌పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలకు జిల్లాలోని మంత్రుల మధ్య కొంత సమన్వయం లేదని ఫిర్యాదుల పర్వం కొనసాగుతున్నది. కొండా సురేఖ వ్యవహారశైలిపై కొంతమంది ఎమ్మెల్యేలుగా నేరుగా పీసీసీకి, అధిష్టానాకి ఫిర్యాదులు చేశారు. ఈనేపథ్యంలో అందినటువంటి ఫిర్యాదులు అన్నింటిపై కూడా కొండా సురేఖతో మీనాక్షి మాట్లాడినట్లు తెలిసింది. ముఖ్యంగా మంత్రి కొండా సురేఖ వ్యవహార శైలిపై.. ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆరా తీసినట్లు సమాచారం.

**సురేఖ వ్యాఖ్యలతో రాజకీయ దుమారం..**

మంత్రి కొండా సురేఖ కొంతకాలంగా చేస్తున్నటువంటి వివాదాస్పద వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాల్లో దుమారాన్ని రేపాయి. సమంత, నాగచైతన్య విడాకుల విషయంలో తీవ్ర ఆరోపణలు చేసి పరువు నష్టం దావా మంత్రి సురేఖ ఎదుర్కొంటున్నారు. గతేడాది దసరాకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలతో మొదలైన వివాదంలో ముగ్గురు కొండా వర్గీయులను పోలీసులు అరెస్టు చేయగా.. మంత్రి కొండా సురేఖ నేరుగా గీసుకొండ పోలీస్ స్టేషన్ కి వెళ్లడం అప్పుడు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. వేములవాడ రాజన్న కోడెల విషయంలోనూ మంత్రి అనుచరుడికి అప్పనంగా కట్టబెట్టారని గీసుకొండ ఠాణాలో కేసు నమోదు కావడం కూడా గత ఏడాది డిసెంబర్ లో వివాదాస్పదమైంది. తాజాగా.. మంత్రులపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఏకంగా రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. పైసలిస్తేనే మంత్రుల వద్ద ఫైల్స్ క్లియరవుతాయని కామెంట్ చేశారు. ఇది కమీషన్ల సర్కార్ అని మాజీ మంత్రి కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు. అయితే, కావాలనే తనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం



చేస్తున్నారన్న మంత్రి సురేఖ చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ మంత్రులను ఉద్దేశించి అన్నానని ఆమె స్పష్టం చేశారు. ఇతర వ్యాఖ్యలపై కూడా మీనాక్షి ప్రశ్నించినట్లు తెలిసింది. ఒక దశలో తన పై వచ్చిన ఆరోపణలు.. ఎమ్మెల్యేలు వ్యక్తం చేసినటువంటి అసంతృప్తి కావొచ్చు.. ఇలాంటి అంశాలన్నింటిపై కూడా అవసరం అనుకుంటే ఇంచార్జిగా విచారణ జరిపి నిజానిజాలు తెలుసుకోవాలని మీనాక్షికి మంత్రి సురేఖ సూచించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. ఇక అంతర్గత అంశాలు, పార్టీ నిర్మాణం వెనుకపడ్డటువంటి నియోజక వర్గాలకు సంబంధించిన అంశాలన్నింటి పై కూడా ఇంచార్జి దిశ నిర్దేశం చేస్తున్నారు. ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అయిన నేపథ్యంలో ఇప్పటి వరకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ మధ్య సమన్వయం లేమి దానిపై కూడా ఆ నాయకులతో అభిప్రాయాలు సేకరిస్తున్నారు. అలాగే మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు తో సమావేశ మయ్యారు.

## జీహెచ్ఎంసీలో టెండర్ల మాయా జాలం!

హైదరాబాద్ జూన్ 1 (నిఘా న్యూస్): మున్సిపల్ శాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి తన శాఖలో జరుగుతోన్న అక్రమాలపై దృష్టి సారించి వెంటనే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్ స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఎమ్మెల్సీ కవిత సీఎం రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలంలో చేపట్టాల్సిన ఎమర్జెన్సీ పనుల టెండర్లలో కొందరు అధికారులు తమకు అనుకూలంగా ఉన్న సంస్థలకు లాభం చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయని తెలిపారు. తెలంగాణకు చెందిన బీసీ కాంట్రాక్టర్లకు నష్టం చేసేలా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఒక విదేశీ సంస్థకు చెందిన వాహనాలు మాత్రమే ఈ పనుల కోసం వినియోగించేలా నిబంధనలు రూపొందించారని వెల్లడించారు. ఆ సంస్థకు హైదరాబాద్ లో రెండు షోరూములు మాత్రమే ఉన్నాయి. ఆ షోరూంలో నిర్వాహకులు తెలంగాణకు చెందిన కాంట్రాక్టర్లతో ఎంఓయూ చేసుకునేందుకు ససేమిరా అంటున్నారు. తెలంగాణ కాంట్రాక్టర్లు కర్ణాటక షోరూముల డీలర్ల నుంచి ఎంవోయూలు తెచ్చుకున్నా, వాటి ఫిజికల్ కాపీలు తక్కువ వ్యవధిలో తెచ్చి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు జీహెచ్ఎంసీలోని 150 వార్డులకు వేర్వేరుగా టెండర్లు పిలిచేవారని, ఇప్పుడు తొమ్మిది జోన్ల వారీగా మాత్రమే టెండర్లు పిలవడంతో తెలంగాణ కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. అధికారులు పేర్కొన్న స్పెసిఫికేషన్స్ కూడిన వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదన్నారు. గతంలో ఇందుకు వినియోగించిన వాహనాల్లో రెండు నుంచి మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించేవారని గుర్తుకు చేశారు. అధికారులు ఒక సంస్థకు, రెండు కాంట్రాక్టు ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు మార్చడంతో ఒక్కో ఏడాదికి రూ.5.85 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిపారు.

## శ్రీకాళహస్తిలో ఉచిత సేవకులకు ఈవో అన్యాయం

శ్రీకాళహస్తి జూన్ 1 (నిఘా న్యూస్) శ్రీకాళహస్తి దేవస్థాన ఉచిత సేవకుల సమస్యలను పరిష్కరించండని మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడుకు వినతి పత్రం అందజేశారు. శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయంలో పోతుగుంట గురవయ్య నాయుడు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా ఉన్నప్పుడు ఉచిత సేవకులుగా శ్రీకాళహస్తి దేవస్థానంలో చేరి పూజారులు, భక్తులు ఇచ్చే సొమ్ములో జీవనం సాగిస్తున్నారు. ప్రతి ఉత్సవములకు గొడుగులను, దివిటీలను, సురిటి లను మోస్తూ ఉత్సవములకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శ్రమిస్తూ, భక్తులు అధికంగా ఉన్న సమయంలో దేవాలయంలో సేవ చేస్తూ వచ్చాము. అయితే శ్రీకాళహస్తి దేవస్థాన చైర్మన్ గా ఉన్న అంజూరు శ్రీనివాసులును, మాకు జీతాలు వచ్చేటట్లు చూడాలని విన్న వించుకోగా ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో 41 అంశంగా పొందుపరిచి సభ్యులందరినీ ఏకగ్రీవ తీర్మానంతో దేవాదాయశాఖ రాష్ట్ర కమిషనర్ కు పంపించారు. విజయవాడ దేవాదాయ కమిషనర్ నుంచి ఈవో రిమార్క్స్ రాగా దక్షిణామూర్తి ఏజెన్సీ ద్వారా జీతాలు ఇవ్వమని ఆదేశించారు. కాని మాకు జీతాలు ఇవ్వక పోవడంతో మేము కోర్టును ఆశ్రయించగా, ఈవో కోర్టు ఆదేశాల మేరకు జీతాలు చెల్లించే ఏర్పాటు చేస్తామని న్యాయస్థానంలో ఒప్పుకున్నారు. కానీ వచ్చిన ఉత్తర్వులలో మా పేర్లు తొలగించి వేరే వ్యక్తుల పేర్లను చేరుస్తున్నారు. కనుక మీరు కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా మా బాధలు అర్థం చేసుకొని మాకు ఉద్యోగ భద్రత, జీతాలు ఇప్పించవలసిందిగా కోరారు.

## ఏ సెంటరుకు వస్తారో చెప్పండి

మొదటి పేజీ తరువాయి...

నల్లధనం ఉన్నవారు మన దేశం విడిచి వెళ్లిపోయారని అన్నారు. విదేశాల్లోని నల్లధనం తెచ్చింది లేదు. పేదలకు ఇచ్చింది లేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ చెప్పారని, ఈ పన్నెండేళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా అని ప్రశ్నించారు. మోదీ, బీజేపీ ఇచ్చిన హామీలపై చర్చకు ప్రధాన మంత్రి బంట్రోతులు వస్తారా లేక ఆయనే లెక్క చెబుతారా అని నిలదీశారు. తెలంగాణలో కేసీఆర్ ఒక రకంగా మోసం చేస్తే, ప్రధాని నరేంద్ర మోదీ మరో రకంగా చేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు చెప్పేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. కొడంగల్‌లో ప్రాజెక్టులు తెచ్చి నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి వికేంద్రీకరణ

మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులకు వర్క్‌షాప్ నిర్వహించారు. నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలన, అంతర్జాతీయ యోగాదినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహణ, వ్యవసాయానికి కేంద్రం అందిస్తున్న సహాయ సహకారాలు, రాష్ట్రంలో అకాలవర్షాల వల్ల జరిగిన నష్టం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, తాజా రాజకీయ పరిణామాలపై ప్రధానంగా చర్చ జరిగింది. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల వద్దకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనను వివరించాలని పదాధికారులకు దిశానిర్దేశం చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలిపారు. భారాస, కాంగ్రెస్ రెండూ కలిసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని, తెలంగాణను రక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి వికేంద్రీకరణ జరిగిందని, భారాస ప్రభుత్వంలో అవినీతి కేంద్రీకృతం అయిందని ఆరోపించారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి డబ్బులు తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్తున్నాయని తీవ్ర ఆరోపణలు చేశారు. భాజపా తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని ఏ పార్టీ కాపాడలేదని, అందుకే ప్రజలు భాజపా వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలు, భారాస అవినీతిని ప్రజల ముందుకు తీసుకెళ్లాలని పార్టీ నేతలకు సూచించారు.

## చరిత్రను చెరిపేస్తున్న బంగ్లా ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

ముజిబుర్ రెహమాన్ ఫోటోని తీసేస్తున్నారు. గతేడాది హింసాత్మక విద్యార్థి ఉద్యమంలో షేక్ హసీనా తన ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్‌ని బంగ్లా ప్రజల హృదయం నుంచి తుడిచేయాలని మహ్మద్ యూనస్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే, షేక్ హసీనా పార్టీ అవామీలీగ్ పార్టీని రద్దు చేశాడు. మొత్తంగా బంగ్లాదేశ్ జాతిపిత ఖ్యాతిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. 1971 బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం పొందడానికి కారణమైన ముజిబుర్ రెహమాన్‌ని 1975లో సైనిక తిరుగుబాటులో హత్య చేశారు. మొత్తం కుటుంబాన్ని హతమార్చారు. షేక్ హసీనాతో పాటు ఆమె సోదరి వేరే దేశంలో ఉండటంతో బతికిపోయారు. అప్పటి నుంచి ఆయన చిత్రపటం బంగ్లా కరెన్సీ అయిన టాకా నోట్లపై ఉండేది. "కొత్త సిరీస్, డిజైన్ ప్రకారం, నోట్స్‌లో ఎటువంటి మానవ చిత్రాలు ఉండవు, బదులుగా సహజ ప్రకృతి దృశ్యాలు, సంప్రదాయాన్ని సూచించే వాటిని ప్రదర్శిస్తాయి" అని బంగ్లాదేశ్ బ్యాంక్ ప్రతినిధి ఆరిఫ్ హుస్సేన్ ఖాన్ చెబుతున్నారు. కొత్త నోట్లపై హిందూ, బుద్దిస్ట్ ఆలయాలకు సంబంధించిన చిత్రాలు ఉన్నాయి. ఆదివారం మూడు నోట్లు విడుదల చేశారు. కొత్త నోట్లు కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయం నుంచి దేశవ్యాప్తంగా ఉన్న ఇతర కార్యాలయాలకు జారీ చేస్తామని అధికారులు చెప్పారు.

## ఉగ్రవాదులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం



హైదరాబాద్ జూన్ 1 (నిఘా న్యూస్) మోదీ హయాంలో ప్రస్తుతం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఫాసిస్టు శైలిలో పాలన సాగుతోందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను తాము ముక్తకంఠంతో ఖండిస్తున్నామని. ఇది శాంతి, రాజ్యాంగం పట్ల విధ్వంసకర చర్యగా భావిస్తున్నామని అన్నారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా చలించని ప్రధానమంత్రి నరేంద్రమోదీ..అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొట్టికాయలు వేస్తే మాత్రం ఉగ్రవాదులతో చర్చలకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. పాకిస్థాన్‌తో కాల్పుల విరమణకు ముందుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం, మన దేశ పౌరులైన మావోయిస్టులతో చర్చలు జరపకుండా మారణహోమం ఎందుకు చేస్తోందని ప్రశ్నించారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాలని ఇదే ప్రజాస్వామ్యానికి మౌలిక సూత్రమని హితవు పలికారు. కాంగ్రెస్ అహింస పునాదులపై నిర్మితమైందని చెప్పారు. హింస ఎవరి నుంచైనా వస్తే దాన్ని తాము ఖండిస్తామని చెప్పుకొచ్చారు. గతంలో ఆర్థిక అసమానతలతో నక్సలిజం పుట్టిందని అన్నారు. ఆ కాలంలో గ్రామాల్లో జరిగిన అఘాయిత్యాలు నక్సలిజం ద్వారా కొంతవరకైనా తగ్గాయని,కానీ క్రమేణ తప్పుదారి పడుతూ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యక్తిగత కక్షలు తీర్చుకునే ప్రయత్నాలకు వేదికగా మారిందని అన్నారు. ఇదే సమయంలో, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు శాంతియుత పరిష్కార మార్గాలను పరిశీలించకుండా, శాంతి భద్రత సమస్యను సాకుగా చూపి మోదీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ఈ ఆపరేషన్ ద్వారా అటవీ ప్రాంతాల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వంలో మతం, కులం పేరిట రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శలు చేశారు. 2014లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, మత సెంటిమెంట్‌ను సాకుగా చూపి బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో లౌకికవాద శక్తులు ఏకమవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో కమ్యూనిజం భావాలు ఉన్నవారు బలపడాలని కోరారు. దేశం మొత్తం ప్రజాస్వామ్య భావాలు ఉన్న వ్యక్తులు కలిసికట్టుగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. కేంద్రంలోని ఫాసిస్టు పాలనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

## దేశంలో 3,758కి చేరిన కరోనా కేసులు

మొదటి పేజీ తరువాయి...

మహారాష్ట్రలో 485, ఢిల్లీ 436, గుజరాత్ 320, పశ్చిమ బెంగాల్ 287, కర్ణాటక 238, ఆంధ్రప్రదేశ్ లో 23, తెలంగాణలో 3 చొప్పున. ఇలా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా 3,758 యాక్టివ్ కేసులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే, ఈ ఏడాది కొవిడ్ సంబంధిత మరణాలు 28కి చేరాయి. కొవిడ్ మళ్లీ వ్యాప్తి చెందుతుండటంపై ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల స్పందించింది. వ్యాప్తిలో ఉన్న ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8.1 సబ్ వేరియంట్లను 'పర్యవేక్షణలో ఉన్న వేరియంట్లు'గా వర్గీకరించింది. పలు దేశాల్లో విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న ఎన్‌బీ.1.8.1 వేరియంట్‌తో ఇన్ఫెక్షన్ల వ్యాప్తి, ఆస్పత్రుల్లో చేరికలు ఒకేసారి పెరుగుతున్నా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఇతర వేరియంట్లతో పోలిస్తే ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుందన్న సూచనలు ఏమీ లేవని మే 23న పేర్కొంది. ఇప్పటికే ఆమోదం పొందిన కొవిడ్ వ్యాక్సిన్లు ఈ వేరియంట్ లక్షణాలు, ప్రభావాన్ని కట్టడి చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని భావిస్తున్నట్లు తెలిపింది. మరోవైపు, ఐసీఎంఆర్ వెల్లడించిన సమాచారం ప్రకారం దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో జీనోమ్ సీక్వెన్సింగ్ నమూనాల ద్వారా ఈ కొత్త వేరియంట్లు ఒమిక్రాన్ జాతికి చెందిన ఉప రకాలుగా తేలింది. 2022లో ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ శరవేగంగా విస్తరించడానికి ఒమిక్రాన్ కారణమన్న విషయం తెలిసిందే. అయితే, ఎల్ఎఫ్.1, ఎక్స్ఎఫ్‌జీ, జేఎన్. 1, ఎన్‌బీ. 1.8.1 వంటి వేరియంట్లను మన దేశంలో గుర్తించగా, వీటిలో మొదటి మూడు వేరియెంట్లే ప్రబలంగా ఉన్నట్లు ఐసీఎంఆర్ చీఫ్ రాజీవ్ బహల్ ఇటీవల తెలిపారు. కొవిడ్ కేసుల పెరుగుదలపై ఇటీవల రాజీవ్ బెహల్ మాట్లాడుతూ తొలుత దక్షిణ భారతదేశం నుంచి నమోదైన కేసులు, ఆ తర్వాత పశ్చిమం నుంచి, ఇప్పుడేమో ఉత్తర భారతం నుంచి వస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులన్నింటినీ ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ ద్వారా మోనిటరింగ్ చేస్తున్నామన్నారు. ప్రస్తుతానికి ఈ ఇన్‌ఫెక్షన్ల తీవ్రత తక్కువగా ఉందన్న ఆయన, ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. "ఎప్పుడైనా ఇన్ఫెక్షన్లు పెరిగితే మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వైరస్ వ్యాప్తి ఎంత మేరకు ఉంది అనేది మొదట చూడాలి. గతంలో కొవిడ్ 19 వచ్చినప్పుడు కేసులు రెండు రోజుల్లోనే రెట్టింపు కావడం మనం చూశాం. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇక రెండోది, కొత్త వేరియంట్లు రోగనిరోధక శక్తిపై ఏమేరకు ప్రభావం చూపుతున్నాయనేది చూడాలి. మూడోది, వైరస్ తీవ్రత ఎంతో చూడాలి. గతంతో పోలిస్తే ఈ వేరియంట్‌లో అంత తీవ్రత కనబడటంలేదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదుగానీ, అప్రమత్తంగా, సర్వసన్నద్ధతతో ఉండాలని సూచించారు.

## నేటి నుండి విత్తన పంపిణీ షురూ

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు ఐదు పంటల విత్తనాల పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 11 వేల గ్రామాల్లో 40 వేల మందికి విత్తనాలు సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా విత్తనాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా పంపిణీలో రైతులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం జరగకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే రేపట్నుంచి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ విత్తనాలు రైతులకు పంపిణీ చేయనున్నారు. విత్తన స్వయం సమృద్ధి లక్ష్యంగా గ్రామాల్లో నాణ్యమైన విత్తన పంపిణీ చేయనున్నట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ వర్షాకాలం నేపథ్యంలో వ్యవసాయ శాఖకు విత్తనాలను సబ్సిడీపై అందుబాటులో ఉంచేందుకు తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ, నేషనల్ సీడ్ కార్పొరేషన్ లు సంయుక్తంగా ముందుకు వచ్చి ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే.

## చొరబాటుదారుల మద్దతుతోనే మమత ప్రభుత్వం

కోల్‌కతా జూన్ 1 (నిఘా న్యూస్): బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. బుజ్జగింపు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తుందన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించేది కూడా బంగాల్‌లోని ముస్లిం ఓట్ బ్యాంక్ కోసమేన్నారు. కోల్‌కతాలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పదవీకాలం 2026తో ముగుస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. బంగాల్‌లో వచ్చే ఏడాది బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చెందిన వ్యక్తులు పహల్గాం ఉగ్రదాడిలో మరణించినా నిశబ్దంగానే ఉన్నారని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించి, మన దేశ తల్లుల, సోదరీమణులను అపహస్యం చేస్తుందని ఆరోపించారు. అందుకే 2026లో వచ్చే ఎన్నికల్లో ఆమెకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. అనేక ఏళ్లుగా కమ్యూనిస్టులు బంగాల్‌ను పాలించారు. ఆ తర్వాత వచ్చిన మమత, మాయామాతి, మనుష్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చారు. కానీ ఆ తర్వాత రాష్ట్రాన్ని అక్రమ చొరబాట్లకు, నేరాలకు, దాడులకు అడ్డాగా చేశారు. మమతా బెనర్జీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో వందలాది మంది బీజేపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు." రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతోనే ముర్షిదాబాద్ అల్లర్లు చెలరేగుతున్నాయని, బెంగాల్ ను అక్రమ చొరబాట్లకు, మహిళలు, హిందువులపై దాడులకు అడ్డాగా మార్చిందని అమిత్ షా దుయ్యబట్టారు.

## రష్యాపై ఉక్రెయిన్ దాడి




ఉక్రెయిన్ జూన్ 1: మూడేళ్లుగా సాగుతున్న యుద్ధంలో తొలిసారి ఉక్రెయిన్, రష్యాపై పెద్ద ఎత్తున డ్రోన్లతో విరుచుకుపడింది. నాలుగు వైమానిక స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 40కిపైగా రష్యా బాంబర్ ప్లేన్లు ధ్వంసమయ్యాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. రష్యా భూభాగంలోకి వందల కిలోమీటర్ల మేర చొచ్చుకెళ్లి ఉక్రెయిన్ దాడి చేయడం ఇదే తొలిసారని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. తొలుత ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన దాడుల్లో 12 మంది సైనికులు మృతిచెందారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిచడం లేదు. ఇరు దేశాలు ఒకరిపై మరొకరు దాడులు చేసుకుంటూనే ఉన్నారు. తాజాగా ఉక్రెయిన్, రష్యా వైమానిక స్థావరాల లక్ష్యంగా డ్రోన్లతో దాడి చేసింది. దీనితో రష్యాకు చెందిన టీయూ-95, టీయూ-22 ఎం-త్రీ బాంబర్లు, ఏ-50 ఎయిర్‌క్రాఫ్ట్‌లు ధ్వంసమయ్యాయని వెల్లడించింది. ఈ దాడులను రష్యాలోని ఇర్కుట్స్క్ ప్రాంత గవర్నర్ కూడా ధ్రువీకరించారు. బెలయా, ఓలెన్యా వైమానిక స్థావరాలు ధ్వంసమయ్యాయని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఈ దాడులను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్వయంగా పర్యవేక్షించారని ఉక్రెయిన్‌కు చెందిన ఓ సైనికాధికారి తెలిపారు.

## ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలకు 32 మంది మృతి

మొదటి పేజీ తరువాయి...

తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అసోంలోని 12 జిల్లాల్లో 60 వేల మందికి పైగా ప్రజలు వరదలకు ప్రభావితమైనట్టు అధికారులు తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని ఈస్ట్ కామెంగ్ జిల్లాలో రెండు కుటుంబాలకు చెందిన ఏడుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. బనా-సెప్పా మార్గంలోని జాతీయ రహదారి13 పై వారు ప్రయాణించే వాహనం లోయలో పడిపోవడంతో మృతి చెందారు. అదే ప్రాంతంలో ఉన్న మరో సుమో వాహనం కూడా ప్రమాదానికి గురయ్యింది, అయితే అదృష్టవశాత్తూ ఎవరికీ గాయాలు కాలేదు. వాతావరణ శాఖ అసోంలోని కొన్ని ప్రాంతాలకు రెడ్ అలర్ట్, మిగిలిన ఈశాన్య రాష్ట్రాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నైరుతి రుతుపవనాలతో పాటు ఉత్తర బంగ్లాదేశ్- షిల్లాంగ్ సమీపంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా వర్షాలు తీవ్రరూపం దాల్చినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అసోం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని అధికారులు తెలిపారు. వర్షాల దాటికి ఇళ్లు కూలి.. కొండచరియలు విరిగిపడ్డాయి. అసోంలో కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి చెందారు. గువాహాటికి సమీపంలోని బోండా ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ముగ్గురు మహిళలు మృతి చెందారని నగర వ్యవహారాల మంత్రి జయంత మల్ల బరూయ తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో గువాహాటిలో ఒకరోజు వర్షపాతం 67 ఏళ్ల రికార్డు బద్దలైంది. మొత్తం 111 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది.

## ఏడాది పాలనలో మూడు లక్షల మంది పొట్ట కొట్టిన బాబు

మొదటి పేజీ తరువాయి...

అవస్థలు తీర్చాలి కానీ, వారిని కష్టపెట్టడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. గతంలో రేషన్ కోసం ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తు చేస్తూ, తమ ప్రభుత్వం వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థలతో పాటు ఇంటివద్దకే నాణ్యమైన బియ్యాన్ని పారదర్శకంగా అందించిందని జగన్ తెలిపారు. ఎండనక, వాననక క్యూలైన్లలో నిలబడే దుస్థితిని, దోపిడీని అరికట్టామని అన్నారు. ఇప్పుడు ఆ విధానాన్ని రద్దు చేయడం ద్వారా పేదలను దోపిడీ చేయడానికి మళ్లీ ద్వారాలు తెరిచినట్టు కాదా అని చంద్రబాబును ప్రశ్నించారు. ప్రభుత్వ సేవల డోర్‌డెలివరీ విధానాన్ని సమాధి చేయడం విజన్ అవుతుందా అని నిలదీశారు. దేశం కొనియాడిన ఈ విధానాన్ని రద్దుచేసి ఏం సాధిస్తారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ప్రవేశపెట్టిన 9,260 రేషన్ వాహనాలపై ఆధారపడ్డ దాదాపు 20 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పొట్టకొట్టడం అన్యాయమని జగన్ పేర్కొన్నారు. వారి కుటుంబాలను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వరదలు, విపత్తు సమయాల్లో కూడా సేవలందించిన ఈ వాహనాలను తొలగించడం సరైనదేనా అని నిలదీశారు. అంతేకాకుండా, ఈ సేవలందించిన వారిని స్మగ్లర్లుగా, మాఫియా ముఠా సభ్యులుగా చంద్రబాబు వ్యాఖ్యానించారని, ఆ వ్యాఖ్యలు ఏమాత్రం సబబుగా లేవని జగన్ విమర్శించారు.

# నేటి నుండి భూ భారతి రైతు సదస్సులు

## కొండపాక ఎమ్మార్వో ఎర్రోళ్ల శ్యామ్



**సిద్దిపేట జూన్ 1 (నిఘా న్యూస్)**
గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ తో రాష్ట్రంలో ఎంతోమంది తమ భూముల హక్కులు, హద్దులను తారుమారుతో సతమతమైన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కలిగించే విదంగా పైలెట్ ప్రాజెక్ట్ పేరుతో భూ భారతి కొత్త చట్టాన్ని తీసుకు వచ్చిందని,మండలంలో నేటి నుండి 20వ తేది వరకు రెవిన్యూ అధికారులు రెండు గ్రూప్ లుగా ఆయన గ్రామాలకు వెళ్లి రైతు సమస్యలు పరిష్కరించే విదంగా రైతు సదస్సులను కొనసాగిస్తామని సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక తహసీల్దార్ ఎర్రోళ్ల శ్యామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ యజమానులు రైతులు, తమ భూమి రికార్డులయందు ఏమైనా తప్పులు ఉన్నా, లేదా అర్హత కలిగియుండి రెవిన్యూ రికార్డులలో పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా జూన్ 3వ తేది నుండి 20వ తేది వరకు పదిహేను గ్రామాలల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులో రైతులు పాల్గొని దరఖాస్తుల రూపంలో తెలియజేయాలని కోరినాడు. ఇట్టి రెవిన్యూ సదస్సును ప్రజాక్షేత్రంలో చేపట్టనున్నట్లు తెలిపారు.

## లోకేశ్వరంలో ఘనంగా భీమన్న దేవుని పండగ





**లోకేశ్వరం జూన్ 1(నిఘా న్యూస్)**
కోరిన కోరికలను తీర్చి వెన్నంటి కష్టాలను తొలగించి ఆదివాసీల కలియుగ ప్రత్యక్ష దైవం భీమన్న దేవుడని నాయక్‌పోడ్ కులస్తులు అన్నారు. భీమన్న దేవుడి పండగను పురస్కరించుకొని గ్రామాలలో ఉదయం నుండే పండగ వాతావరణం నెలకొంది.లోకేశ్వరం మండల కేంద్రంతోపాటు నగర్ గ్రామంలో ఆదివారం ఆదివాసీల ఇష్టదైవం భీమన్న దేవుని పండగను ఆదివాసి నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో వారి కుల సాంప్రదాయా లతో భాజా భజంత్రిలతో మంగళ హారతుల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేసుకుంటూ ఘనంగా నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసి కుల పెద్దలు మాట్లాడుతూ.. ప్రతియేటా వర్షాకాలం ప్రారంభానికి ముందు మృగశిర కార్తే ప్రారంభమవ్వగానే పంటలకు అనుగుణంగా సరైన సమయంలో వర్షాలు కురిసి పాడిపంటలతో గ్రామాలు సస్యశ్యామల మవ్వాలని తమ కుటుంబాలు సుఖశాంతులు ఆయురారోగ్యాలతో విరసిల్లాలని కుటుంబీకులతో కలిసి భీమన్న పండగను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అట్టోలి రాజేశ్వర్, అన్నారం గంగాధర్, సాకి లక్ష్మణ్,గోనేటి జగదీష్, లోకేశ్వరం గ్రామం అధ్యక్షులు అల్లోల పెద్ద సాయిలు,నిగువ గంగాధర్,సంఘ పెద్దలు తదితరులు

## శ్రీ సవారి మైసమ్మ, పోచమ్మ దేవతల కళ్యాణం



**రామంతపూర్ జూన్ 1 (నిఘా న్యూస్)**
రామంతపూర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో శ్రీ సవారి మైసమ్మ, పోచమ్మ దేవతల కళ్యాణ మహోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు వంగాల సంతోష్ గుప్తాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ఆది సత్యనారాయణ, ఎంఎస్. శంకర్ యాదవ్, పెట్టం శైలేందర్,పలుగుల అంజయ్య పటేల్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,దర్శనాల సుధాకర్,పడిగం నాగేష్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో తెరచుకున్న రేషన్ షాపులు



**శ్రీకాళహస్తి జూన్ 1 (నిఘా న్యూస్)**
పట్టణంలోని 32 వ వార్డు నందు గల రేషన్ షాపును పునః ప్రారంభించిన శ్రీకాళహస్తి డివిజన్ ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు ఆంధ్ర రాష్ట్రం అంతా రేషన్ షాపులు పునః ప్రారంభించారని ఇకమీదట ప్రతినెలా ఒకటవ తారీఖు నుండి 15వ తారీకు వరకు రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే 65 సంవత్సరంలో నిండిన వారు దివ్యాంగులు ఉన్నట్లయితే వారి ఇంటి వద్దకే సరుకులు అందించాలని సూచించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ గత వైయస్సార్సీపి ప్రభుత్వంలో వాహనాల ద్వారా ప్రజలకు సరుకులు అందిస్తామని చెప్పి ప్రజలకు బియ్యం అందించకుండా కాకినాడ పోర్టుకు తరలించి వేల కోట్ల డబ్బులు జేబులో వేసుకున్నారని కాబట్టి అలాంటిది ఉండకూడదని అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యము కందిపప్పు, చక్కెర మొదలైన వస్తువులు రేషన్ షాప్ ద్వారా అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలరు ముని కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ కంట రమేష్ ,షఫీ ఆర్మాగం ,రమణ రూకేష్ ,గిరి మధు, గోపాల్ ,రాము, బత్తయ్య వెంకటేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

## హబ్సిగూడ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి



**హబ్సిగూడ జూన్ 1(నిఘా న్యూస్)**
హబ్సిగూడ డివిజన్ లో సాయి రామ్ స్కూల్ లైన్, నవరంగ్ గూడ , వెంకటరెడ్డి నగర్, శ్రీనివాసపురం కాలనీల రోడ్లు అభివృద్ధికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చొరవతో సుమారు 5.55 కోట్ల రూపాయిల నిధులు మంజూరయ్యాయి. నిధులు మంజూరైన సందర్భంగా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో కాలనీవాసులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ హబ్సిగూడ డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన వెల్లడించారు. నియోజకవర్గ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి హబ్సిగూడ డివిజన్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో హబ్సిగూడ డివిజన్ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ చారీ, హబ్సిగూడ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలయ్య బాబు,సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, వెలుగు గుట్ట దేవస్థానం డైరెక్టర్ మురళి ముదిరాజ్,మల్లు నాయక్, యూత్ కాంగ్రెస్ హబ్సిగూడ అధ్యక్షులు వాసు,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జహంగీర్ , రామాలయం టెంపుల్ డైరెక్టర్ సంపత్, మల్లయ్య,అల్లం కొమురయ్య, అభయాంజనేయ స్వామి డైరెక్టర్ రఘు, ఇందిరమ్మ కమిటీ సభ్యులుసురేష్,చైతన్య,భాను,ప్రకాష్, సిద్ధులు , సోమయ్య,టిల్లు, నాగచారీ,సంజీవ్, ముస్తఫా,భాస్కర్, అరుణ్, మొగలి సురేందర్, శంకర్ రెడ్డి, లింగారెడ్డి, శివ,చోట,పాషా, నయీమ్,సుమిత్, మహిళా నాయకులు లక్ష్మి,గోవింద్ ధనలక్ష్మి, పావని, స్వాతి, నీలిమ , రజియా బస్తీ వాసులు శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రావు, సాదిక్, హేమంత్, పిచయ్య, మమత నాయకులు పాల్గొన్నారు.

# ఆస్తమాపై అవగాహన అవసరం

## జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హుమేర



**గోల్కొండ జూన్ 1 (నిఘా న్యూస్)**
ఆస్తమా లక్షణాలను అనుసరించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హుమేర వెల్లడించారు. ప్రజలు ఆస్తమా వ్యాధి లక్షణాలను గుర్తించడంలో అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీవీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రానికి వివిధ అనారోగ్య లక్షణాలతో సందర్శించిన ప్రజలకు వైద్య నిపుణులు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. ప్రజలు అస్తమా వ్యాధిపై అవగాహన లేని కారణంగా కొందరు ఆస్తమా వ్యాధికి గురవుతున్నారని తెలిపారు. తద్వారా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కు గురవుతున్నారని స్పష్టం చేశారు. సకాలంలో వైద్యం చేయించుకోకపోతే ఆస్తమా తీవ్రతరం అయి ప్రాణాంతకమైన పరిస్థితి దాపురిస్తుందని సూచించారు. కారణాలు తెలిపారు పరిశ్రమల ప్రాంతాలలో నివసించే ప్రజలకు పరిశ్రమల నుండి వెలువడే వివిధ రకాల కాలుష్యం, ధూమపానం అలవాటుతో, తల్లితండ్రులు ఆస్తమా వ్యాధికి గురైన సంతానానికి, దుమ్ము ధూళిలో అధికంగా నివసించే ప్రజలకు తదితర కారణాలు పేర్కొన్నారు. లక్షణాలు వెల్లడించారు. గొంతులో పిల్లి కూతలు కూయడం, రాత్రి సమయంలో తెల్లారే సమయంలో నిరంతర దమ్ము, చాతి పట్టినట్లు బిగుతుగా ఉన్నట్లు అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కొందరిలో నిరంతరం తుమ్ములు, తదితర లక్షణాలు తెలిపారు. పైన సూచించిన లక్షణాలను నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ప్రాణాంతకం అయ్యే పరిస్థితి దాపురిస్తుందని స్పష్టం చేశారు. ఊపిరితిత్తులు ఇన్ఫెక్షన్ కు గురై ఊపిరితిత్తులు వాపు గా అవుతాయని పేర్కొన్నారు. తద్వారా ప్రాణవాయువు (ఆక్సిజన్) ప్రవేశించే మార్గం పూర్తిగా మూసుకు పోయే పరిస్థితి కలుగుతుందని అన్నారు. దీంతో శ్వాసకు అడ్డంకులు ఏర్పడి ప్రాణవాయువు సరైన ప్రమాణంలో అందక రోగులు ఆయాసంతో విపరీతంగా బాధపడుతుంటారని స్పష్టంగా వివరించారు. కావున పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించి మెరుగైన వైద్య సేవలు పొందాలని కోరారు. అదేవిధంగా ఆరోగ్య జాగ్రత్తలు సూచించారు. ధూమపానానికి దూరంగా ఉండాలి. వాయు కాలుష్యానికి గురికాకుండా తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దుమ్ము ధూళి ప్రాంతంలో నివసించక పోవడమే శ్రేయస్కరమని హితవు పలికారు. ఆరోగ్య నియమావళి పాటించి ప్రజలందరూ రోగ నిరోధక శక్తి పెంచుకుని ఆరోగ్యంగా ఉంటారని ఆకాంక్షించారు.

# ఓం సాయి కాలనీ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

## ఎమ్మెల్యే సబితా రెడ్డికి విజ్ఞప్తి చేసిన కాలనీ ప్రతినిధులు



**బాలాపూర్ జూన్ 1 (నిఘా న్యూస్)**
మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఓం సాయి కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న ఒపెన్ నాల తో దోమలు, దుర్గంధం తో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని, దానికి శాశ్వత పరిష్కారం చూపాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డికి మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. శాశ్వత పరిష్కారం కోసం ఓపెన్ నాలను అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ గా నిర్మాణం చేపట్టాలని కోరగా, ఈ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి తప్పక పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారని వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షులు మామిడి సుదర్శన్ రెడ్డి, అధ్యక్షులు కృష్ణమాచారి, ఓం సాయి కాలని మాజీ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేషన్ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేశ్ రెడ్డి, కాలనీ వాసులు విజయ్, కీషోర్, ధారల శ్రీధర్, కూమార్ శెట్టి, రోజెకర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# టెలికామ్ కాలనీ నూతన కార్యవర్గం

## కార్పొరేటర్ సబితకు కాలనీ సమస్యలపై వినతి పత్రం



**అల్వాల్ జూన్ 1 (నిఘా న్యూస్)**
వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ను కలిసిన టెలికం కాలనీ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కార్పొరేటర్ ను శాలువాతో సన్మానించి, టెలికం కాలనీలో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ, వ్యవస్థను బాగు చేయాలని స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని, తదితర పెండింగ్ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కాలానికి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులు కూడా తమకు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రమణారెడ్డి, కుముద దేవి, సంజయ్ కిరణ్, ప్రమోద్ కుమార్, బ్రహ్మచారి, డిఎన్ రావు, శోభ, తిలక్, చంద్రిక, చంద్రకళ, ఇతరులు పాల్గొన్నారు.

# జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్



**ఇల్లందు జూన్ 1 (నిఘా న్యూస్)**
ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి అధ్యక్షతన నిర్వహించిన ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం కార్మికుల శ్రమను మరింత దోచి పెట్టినందుకు కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం దుర్మార్గమైందని అన్నారు. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు,సామాజిక భద్రత,చట్టబద్ధ హక్కులు కల్పించాలని,కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని,కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల పరిష్కారం కోసం జూలై 9న జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు పిలుపునిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శులు ఎండి.రాసుద్దీన్,ఎన్.సంజీవ్, కొండపల్లి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,గౌని నాగేశ్వరరావు,డి. ప్రసాద్, నాయకులు కొప్పుల శ్రీనివాస్,యాసారపు వెంకన్న,గడ్డం నాగేష్,మంకెన వెంకటేశ్వర్లు,కే.వాసు,ఆదెర్ల అంజయ్య,రావూరి ఉపేందర్ రావు,తొగర సామేల్,రామిశెట్టి నరసింహారావు,ఎనగంటి రమేష్,ఏ. మంగీలాల్,కూరాకుల నరసింహారావు,డి. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ లో ఉచిత వైద్య శిబిరం

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**రామంతాపూర్ జూన్ 1 (నిఘా న్యూస్)**
తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం రామంతపూర్ డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కమ్యూనిటీ హాల్ లో మ్యాటిక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో దివంగత నేత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి స్మారకార్థం ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపుని ముఖ్య అతిథిగా హాజరై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మానవుడు ఆరోగ్యంగా ఉంటేనే అన్ని సాధించగలడు , ప్రతి మనిషి మంచి ఆహారం తీసుకొని వాకింగ్ ఎక్సర్సైజ్ చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రతి ఒక్కరూ ఫ్రీ మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ , బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు ,బాబు యాదవ్ , బోసానీ పవన్ కుమార్ చాంద్ పాషా, నరేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కాలనీలలో కమ్యూనిటీ భవనం నిర్మాణం

## కావేరి నగర్ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన కార్పొరేటర్



**ఉప్పల్ జూన్ 1 (నిఘా న్యూస్)**
ఉప్పల్ డివిజన్ లోని ఆదివారం కావేరి నగర్ లో కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ రజిత రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్ లోని అన్ని కాలనీలలో కమ్యూనిటీ హాళ్లను నిర్మాణం చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఉప్పల్ డివిజన్ కు కోట్లాది రూపాయలను తీసుకువస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కార్పొరేటర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత రెడ్డిని అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కావేరి నగర్ కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, వై. కే. నాయుడు, బ్రహ్మయ్య ,డీవీకే. వరప్రసాద్ , సల్లా ప్రభాకర్ రెడ్డి,గొరిగ మహేష్,వాసవి ,రజిత ,బాల్ రెడ్డి, సిహెచ్. వెంకటేశ్వర్లు,లక్ష్మ రెడ్డి,రవి చందర్, ముత్తయ్య,వినోద్ కుమార్,సత్యనారాయణ,రాధ ,వినోద ,మల్లేశ్వరి ,లక్ష్మి సంధ్య,రేణుక,సునీత,అమృత కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఖుషీ చిల్డ్రన్ ఆసుపత్రిని ప్రారంభించిన సబితా రెడ్డి



**బాలాపూర్ జూన్ 1 (నిఘా న్యూస్)**
మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఖుషీ చిల్డ్రన్, ఈ ఎన్ టీ ఆసుపత్రిని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్లు, అత్యాధునిక పరికరాలతో అన్ని వైద్య సౌకర్యాలతో ఏర్పాటుచేసి బాలాపూర్ మండల ప్రజలకు అందుబాటులోకి తేవడాన్ని యాజమాన్యం డా సయ్యద్ ఇర్షాద్ ముస్తఫా, ఈ ఎన్ టీ నిపుణురాలు డా హుమా నర్గీస్, చిల్డ్రన్ స్పెషలిస్టులు సయ్యద్ హమీజ్, డా ప్రణీత్ రెడ్డి లను అభినందించారు. నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ సామాన్య ప్రజలకు వైద్యం ఖర్చులు అందుబాటులో ఉండాలని యాజమాన్యానికి సూచించారు. ఆస్పత్రి వైద్యులు మాట్లాడుతూ తాము ఆస్పత్రిలో నిపుణులైన వైద్యులతో మధ్య తరగతి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా చూస్తున్నామని, ప్రజలు తమ సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు భూపాల్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, బొక్క రాజేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, రాజ కుమార్, బీ ఆర్ ఎస్ నాయకులు శ్రీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, షేర్ రమన్, మహిళా అధ్యక్షురాలు సునీతా బాల్ రాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కలం నిఘా
సోమవారం 02 జూన్ 2025



ఆలేరు పట్టణ కేంద్రంలోని కొలనపాక గ్రామానికి చెందిన పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి మనవడి ఫంక్షన్ కి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డిసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. కార్యక్రమానికి కల్లూరి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. -ఆలేరు జూన్ 1(నిఘా న్యూస్)

## ఉప్పల్ శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్ జూన్ 1 (నిఘా న్యూస్)**
ఉప్పల్ మినీ శిల్పారామం శ్రీ దత్త సంగీత నృత్య కళాశాల గురువు దుర్గ భవాని శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మహాగణపతిమ్, బ్రహ్మాంజలి, అదిగో అల్లదిగో, తిల్లాన, చేరి యశోదకు, కృష్ణ శబ్దం, హిందోళ తిల్లాన, చక్కని తల్లికి, గరుడగమనా, కృష్ణ కృష్ణ, కొలువైఉన్నడే, ఒకపరి కొకపరి, వచ్చెను అలమేలుమంగా, తరంగం,మొదలైన అంశాలను తపస్వి, కావ్య, సాన్విక, సిరి, చందన, లక్ష్మి సహస్ర , ఆరాధ్య సాయి కీర్తన, లక్ష్మి మేఘన, వల్లి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, రాజగోపాల్ రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్, ఎండి కరీం, సునీల్ తదితరులు పాల్గొన్నారు. భువనగిరి జూన్ 1 (నిఘా న్యూస్)




తిరుపతి జిల్లా కెవిబి పురం మండలం వేమాలపూడి గ్రామంలో పీపుల్ వెల్ఫేర్ ట్రస్ట్ తరఫున మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ నారాయణ , డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ రాజేష్, ట్రస్ట్ కమిటీ సభ్యులు షాకిరాలి, గుమ్మల రాజేశ్వరరావు, జిఎంఆర్, సుబ్రహ్మణ్యం, మధు, శేఖర్,పూజ, షఫీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.
తిరుపతి జూన్ 1 (నిఘా న్యూస్)

## రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా 2కే రన్



**హుజురాబాద్ జూన్ 1 (నిఘా న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా సోమవారం ఉదయం 5-30 ని.లకు హుజురాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ కేంసారపు సమ్మయ్య ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి జమ్మికుంట రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్క నుండి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానము వరకు 2కే రన్ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు తెలి పారు. కావున పట్టణ యువత తప్పక ఇట్టి 2కే రన్ కార్యక్రమము నందు పాల్గొని, విజయవంతము చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ముగిసిన వేసవి శిబిరం

**అంబర్ పేట జూన్ 1(నిఘా న్యూస్)**
సయోధ్య హోమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. నెల రోజుల పాటు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ కు సంబంధించిన ముగింపు కార్యక్రమం బాగ్ అంబర్ పేట్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. సమ్మర్ క్యాంప్ లో శిక్షణ పొందిన అంబర్‌పేట స్లం ఏరియాకు పిల్లలు వివిధ రకాల డ్యాన్స్ ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో సఫ్రాన్ ఎలక్ట్రికల్ అండ్ పవర్ డైరెక్టర్ మైఖేల్ క్రోజియర్, సయోధ్య ప్రెసిడెంట్ వేముల పాటి మృదుల, రాపర్ మహాదేవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విచ్చేశారు. గ్లాండ్ ఫోసన్ ఫౌండేషన్ మద్దతుతో, సయోధ్య ఆధ్వర్యంలో నెల రోజులపాటు ఈ సమ్మర్ క్యాంపును నిర్వహించి పిల్లలకు ఆటలు, పాటలు, డాన్సులు నేర్పించారు. ఈ సందర్భంగా సయోధ్య ప్రెసిడెంట్ మృదుల మాట్లాడుతూ పిల్లల ప్రతిభను స్టేజి మీద చూపించుకోవడం వల్ల వారి ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెరిగి వారు భవిష్యత్తులో వారి కలలు నిజం చేసుకోగలరని పేర్కొన్నారు.సయోధ్య వార్షికంగా నిర్వహించే ఈ సమ్మర్ క్యాంప్ వెనకబడిన వర్గాల పిల్లల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించడం, సామాజిక వర్గాల మధ్య తేడాలను తగ్గించడం వంటి లక్ష్యాలతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.




# వైభవంగా ముగుసిన నాయిని టి 10 క్రికెట్ టోర్నమెంట్

**మొదటి విజేతగా కాజీపేట సురేష్ టీమ్ లిరెండో విజేతగా నిలిచిన అలంకార్ ఫిరోజ్ టీమ్**

**విజేతలకు బహుమతులను అందించిన ఎమ్మెల్యే నాయిని**

**వరంగల్ జూన్ 1 (నిఘా న్యూస్)**
నాయిని విశాల్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గడిచిన 14 రోజులుగా నిర్వహించిన నాయిని టి 10 లీగ్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 14 రోజుల పాటు నిర్వహించిన ఈ క్రికెట్ పోటీలలో మొత్తంగా 176 టీమ్ లు పాల్గొన్నాయని గెలిచిన వారిని ఓడిన టీమ్ సభ్యులు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే నాయిని కోరారు.రాజకీయాలకు అతీతంగా ఈ టోర్నమెంట్ రెండో సీజన్ ను విజయవంతంగా నిర్వహించామని,పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేతలుగా నిలిచారని అన్నారు.నేడు జరిగిన ఈ కార్యక్రమం ద్వారా నాయిని విశాల్ రెడ్డి ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా బడిన టీమ్ నాయిని నిర్వాహక బృందాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని అభినందించారు. ఫైనల్ లో తలపడిన రెండు జట్లు అలంకార్ ఫిరోజ్, కాజీపేట సురేష్ ల మధ్య జరిగిన మ్యాచ్ కాజీపేట సురేష్ టీమ్ ప్రథమ స్థానంలో నిలిచి కప్ తో పాటు లక్ష రూపాయల బహుమానం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు.రెండో విజేతగా నిలిచిన అలంకార్ ఫిరోజ్ టీమ్ కప్ రూ.50 వేల రూపాయల బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, డా. గోదా విష్ణు వర్ధన్ రెడ్డి ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన

**మాక్ డ్రిల్ నిర్వహించిన తిరుపతి అగ్నిమాపక సిబ్బంది**



**రామచంద్రపురం జూన్ 1(నిఘా న్యూస్)**
సమాజంలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వాటిని నివారించడానికి ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎన్ సి సి గ్రూప్ కమాండింగ్ కెప్టెన్ రాజగోపాల్ జగదీష్ ఆత్రే అన్నారు. ఆదివారం మండలంలోని సి రామాపురం గ్రామంలోని వెరిటాస్ సైనిక స్కూల్ ఆవరణంలో 11 ఎయిర్ స్క్వాడ్రన్ (టెక్నికల్) ఎన్‌సీసీ తిరుపతి గ్రూప్ ప్రధాన కార్యాలయాల ఆధ్వర్యంలో కంబైన్‌డ్ వార్షిక శిక్షణ శిబిరాలలో భాగంగా ఎన్ సి సి విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై తిరుపతి ఫైర్ స్టేషన్ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు జరిగి నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఫైర్ సిబ్బంది ఎన్సిసి విద్యార్థులకు విన్యాసాలు నిర్వహించారు. అగ్ని ప్రమాదంలో జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తిరుపతి ఫైర్ స్టేషన్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ మదన్ మోహన్ కుమార్ సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదవ శాత్తు విద్యుత వల్ల అగ్ని ప్రమాదాలు జరిగితే ఎదుర్కో వాల్సిన జాగ్రత్తల గురించి ఎన్సిసి క్రెడిట్లకు వివరించారు. విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై చక్కటి అవగాహన కల్పించినందుకు గ్రూప్ కమాండింగ్ కెప్టెన్ రాజగోపాల్ జగదీష్ ఆత్రే అగ్నిమాపక సిబ్బందిని అభినందించి మెమెంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ మాన్ విజయ్ కుమార్, శశి కుమార్, నాగరాజు, ఎన్ సి సి క్యాంపు కార్యాలయ పర్యవేక్షకులు పి. సురేష్ కుమార్, క్యాంప్ పర్యవేక్షకులు కే. గుణశేఖర్, శ్రీనివాసులు, ఏ ఎన్ వో లు, ఎన్ సి సి క్యాడెట్లు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల లబ్ధి కోసమే రేషన్ షాప్‌లు : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి జూన్ 1(నిఘా న్యూస్)**
పేదలకు పారదర్శకంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం కోసమే చౌక ధరల దుకాణాలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. తిరుపతిలోని పెద్దకాపు లే అవుట్ లోని 34వ రేషన్ షాప్ ను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. అనంతరం రాఘవేంద్ర నగర్ లోని 75 వ షాప్, మాధవనగర్ లోని 74వ షాప్ ను ఎమ్మెల్యే ప్రారంభించి సరుకులను అందించారు. నగరంలో 102 చౌక ధరల దుకాణాలు ద్వారా పేదలకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రతి నెలా ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు సరుకులను లద్దిదారులకు డీలర్లు అందిస్తారని ఆయన చెప్పారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో పేదలకు వాహనాల ద్వారా రేషన్ అరకొరగా పంపిణీ చేసి మిగిలిన బియ్యాన్ని కాకినాడ, విశాఖ పోర్ట్ ల ద్వారా అక్రమంగా విదేశాలకు తరలించి కోట్లు దండుకున్నారని ఆయన ఆరోపించారు. అలాగే పదహారు వందల కోట్లతో వాహనాలు కొని దుబారా చేశారని ఆయన విమర్శించారు. పేదలు బియ్యం, ఇతర నిత్యావసరాల కోసం ఎటువంటి ఇబ్బంది పడుకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తిరిగి చౌక ధరల దుకాణాలను తీసుకొచ్చారని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు చేయూత అందిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి రాజు, ఆర్డీఓ రాంమోహన్, అర్బన్ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, ఎన్డీఏ నాయకులు పులిగోరు మురళీ , డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పొరేటర్ లు ఎస్కే బాబు, అన్నా అనితా, సింగంశెట్టి సుబ్బరాయలు, దొడ్డ రెడ్డి శ్రీనివాసులురెడ్డి, దొడ్డరెడ్డి రామకృష్ణా రెడ్డి, రాజా రెడ్డి, ఆకేపాటి సుభాషిణి, మహేష్ యాదవ్, భరణి యాదవ్, హేమంత్ కుమార్ యాదవ్, దూది శివ, బాలాజీ, సానె శ్రీనివాస్, ఆళ్వార్ మురళీ, వూసా మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.



## మచ్చబొల్లారం డివిజన్ అభివృద్ధే ధ్యేయం

**డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్**



**అల్వాల్ జూన్ 1(నిఘా న్యూస్)**
మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధే తన ఏకైక ధ్యేయమని స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ కాలనీలో 25 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆయనశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలు, కాలనీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేశానని చెప్పారు. ఆయా అభివృద్ధి పనులను నాణ్యత ప్రమా ణాలతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.యాదిరెడ్డి, సీనయ్య, స్వరాజ్ పాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జావిద్, మల్లా రెడ్డి, మనోహర్, రవికుమార్, స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నాగేశ్వరరావు, బలవంతు రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సర్వేష్ యాదవ్, వెంకటేశం, దేవేందర్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ

**ముథోల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్**



**లోకేశ్వరం జూన్ 1 (నిఘా న్యూస్)**
మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన నీరడీ కల్పన కు భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కును 44,500 రూపాయల చెక్కును ముథోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్ బాధ్యురాలికి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ముథోల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణరావు పటేల్ మాట్లాడుతూ నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి వైద్య ఖర్చుల కోసం చాలా ఉపయోగ పడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బాధితుల తరఫునుండి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తూరు చిన్ను, మహేష్, చందు, సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులు తదితరులు ఉన్నారు.

## శభాష్ పల్లిలో యువతి అదృశ్యం

**మనోహరాబాద్ జూన్ 1 (నిఘా న్యూస్)**



మెదక్ జిల్లా మనోహరాబాద్ గ్రామంలో అమ్మమ్మ ఇంటికి వెళ్లి వస్తానని గత నెల 28 న వెళ్ళి తిరిగి రాలేదు. అనుమానంతో అమ్మాయి తండ్రి మనోహరాబాద్ లోని బావమరిదికి ఫోన్ చేసి తెలుసుకొనగా ఇక్కడి నుండి 29 న శభాష్ పల్లికి తిరిగి వచ్చినదని చెప్పడంతో తక్షణమే మా బంధువుల ఇంటి వద్దకు వెళ్లి వెతికినా ఆచూకీ లభించలేదు శ్రావణి ఫోన్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ ఉండడంతో తక్షణమే మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో తండ్రి షాదుల్లా ఫిర్యాదు చేయడం జరిగినది, పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. శభాష్ పల్లి గ్రామానికి చెందిన శ్రావణి (19) విద్యార్థిని తండ్రి షాదుల్లా ప్రైవేటు ఉద్యోగం శ్రావణి అమ్మమ్మ ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదని మనోహరాబాద్ పోలీస్ స్టేషన్లో యువతి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## ప్రేమ్ నగర్ లో రేణుక ఎల్లమ్మ కళ్యాణం



**అంబర్ పేట జూన్ 1(నిఘా న్యూస్)**
అంబర్ పేట ప్రేంనగర్ లో ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి 12వ వార్సికోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. దేవాలయ నిర్వాహకురాలు ఎడ్ల సులోచన ఆధ్వర్యంలో జరిగిన ఈ వార్షికోత్సవ వేడుకల్లో ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు నర్సయ్యను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, చండీహోమం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి కళ్యాణాన్ని జరిపించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకుడు ఎ.యశ్వంత్, బిజెపి నాయకుడు జూలూరి తిరుపతిగుప్త, దేవాలయ నిర్వాహకులు పవన్, మణికాంత్ కుమార్, సాయిప్రసాద్, అనూష్, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనగర్ కాలనీలో సమస్యలపై చర్చ



**అల్వాల్ జూన్ 1 (నిఘా న్యూస్)**
ఓల్డ్ అల్వాల్ పరిధిలోని శ్రీలక్ష్మీనగర్ కాలనీ సమావేశం ఆదివారం జరిగింది. కాలనీ అధ్యక్షులు బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో సభ్యులు పలు సమస్యలను, జరగాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. వచ్చేది వర్షా కాలం కావున కాలనీలో డ్రైనేజీ లైన్ ను పూర్తి చేయాలని,ఆ తరువాత సి సీ రోడ్ వేయాలని తీర్మానిం చారు. అమ్మవారి గుడిని అభివృద్ధి చేసుకోవాలని, బయటి వారు తెలియకుండా కాలనీలో వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయరాదని, ఇతరులకు ఇబ్బంది కలగ కుండా అందరు సహకరించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో శ్రీకాంత్ రావు,సుధాకర్ రెడ్డి, సాయిరామ్ గౌడ్, నారా యణ, మధుకర్, అనిల్, రవి, లింగారెడ్డి, భాస్కర్ గౌడ్, శివరాజ్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## డా.శోభన దేశ్ పాండేకు లైఫ్ టైం అవార్డు



**హైదరాబాద్ జూన్ 1 (నిఘా న్యూస్)**
ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు వస్తుందని తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ సెక్రెటరీ జనరల్, విద్యావేత్త జక్కుల విజ్ఞత అన్నారు. 37 ఏళ్లుగా విద్యా రంగానికి సేవలు అందించిన సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డా.శోభన దేశ్ పాండే పదవీ విరమణ సందర్భంగా టీసీసీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అమెరికా పర్యటనలో ఉన్న టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ డి.శోభనకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు-2025ను పూలమాల, జ్ఞాపికతో జక్కుల విజ్ఞత, రవీందర్, డా. కె.రాధిక రెడ్డి, ప్రొ.సారా నాహిద్, వనిత మహా విద్యాలయ కార్యదర్శి ఇ.రాజేందర్ లు ఘనంగా సన్మానించి అవార్డును ప్రధానం చేశారు. ఎగ్జిబిషన్ సొసైటీ మేనేజ్మెంట్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు డా.శోభనను సన్మానించి అభినందనలు తెలిపారు.

## సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ



**లోకేశ్వరం జూన్ 1 (నిఘా న్యూస్)**
మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన నీరడీ కల్పనకు ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో వైద్య ఖర్చులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తూర్ చిన్నూ చొరవ తీసుకొని సీఎం సహాయనిధి కి అప్లైచేయగా భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కును 44,500 రూపాయల చెక్కును ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్ చేతుల మీదుగా బాధ్యురాలికి చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా ముధోల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణరావు పటేల్ మాట్లాడుతూ నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి వైద్య ఖర్చుల కోసం చాలా ఉపయోగ పడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బాధితుల తరఫునుండి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, చందు, సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులు తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాన్ని నడిపితే చర్యలు తప్పవు
### లోకేశ్వరం ఎస్సై జి. అశోక్



**లోకేశ్వరం జూన్ 1(నిఘా న్యూస్)**
మండలంలోని మన్మద్ ఎక్స్ రోడ్ వద్ద ఎస్సై జి. అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..ధృవపత్రాలు లేని వాహనాలకు ఫైన్ తప్పనిసరి వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని,మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, సూచించారు.వాహనాలు నడుపుతూ మైనర్ లు పట్టుబడితే తల్లి దండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణం



**హాజరైన ఎమ్మెల్యేలు కార్పొరేటర్లు వివిధ పార్టీల నేతలు**
**ఆలయ ధర్మకర్తలు వి.పూజిత, జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి జూన్ 1 (నిఘా న్యూస్)**
శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నల్లగండ్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత గౌడ్ కళ్యాణం విశిష్టత తెలియచేస్తూ పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ ముఖ్యసలహాదారులు మహమ్మద్ అలీ షబీర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ,ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానంనాగేందర్ ,కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహ రెడ్డి ,ఎమ్మెల్సీ ఎం ఎస్ ప్రభాకర్ , కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్,బొంతు శ్రీదేవి,పుష్ప యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు కాల్వ సుజాత, జేరిపేటి జైపాల్ , మెట్టు సాయి కుమార్ , టిజిఐఐసి చైర్మన్ నిర్మల రెడ్డి,నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ , ప్రచార కమిటి చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ , శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## తిరుమల టాక్సీ డ్రైవర్ల సమస్యలపై జనసేన వినతి



**తిరుపతి జూన్ 1(నిఘా న్యూస్)**
తిరుమల తిరుపతి టాక్సీ డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే ఆరణి ఆదేశాల మేరకు శనివారం తిరుపతి జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో సెక్టర్ 3 సైలేంద్ర కుమార్ ను కలిసి డ్రైవర్లు పడుతున్న కష్టాలు వివరించారు. అదే విధంగా తిరుమల ట్రాఫిక్ సిఐ ను కూడా కలిసి వారికి ట్రాఫిక్ సమస్యలపై, డ్రైవర్లు పడుతున్న సమస్యలపై వివరించి, పదేపదే చలానాలు వేయడం వల్ల వారు సంపాదించింది ఇంటికి కూడా తీసుకొని వెళ్లలేకపోతున్నారని, దీనిపై చర్యలు చేపట్టి తగిన న్యాయం చేకూర్చాలని జనసేన నేతలు కోరారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జీప్ డ్రైవర్లు, ఓనర్లు ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ అవసరమైన డాక్యుమెంటేషన్ ను సరిగా పెట్టుకోవాలని, రూల్స్ అతిక్రమించకుండా చూసుకోవాలని కోరారు. యూనియన్ లీడర్లు రికార్డ్స్ సరిగా పెట్టుకుని, రూల్స్ ను అతిక్రమించకుండా నడుపుకోవాలని జీపు డ్రైవర్లకు, ఓనర్లకు ఆదేశాలు జారీ చేశారు.


## నేడు మోత్కూరుకు ఎమ్మెల్యే రాక




మోత్కూరు జూన్ 1(నిఘా న్యూస్)
తుంగతుర్తి శాసనసభ్యులు మందులసామెల్ మోత్కూర్ మండల ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను సోమవారం మధ్యాహ్నం 2 గం.లకు స్థానిక ఎల్.ఎన్ గార్డెన్స్ లో అందచేస్తారని మోత్కూరు మున్సిపల్ కమిషనర్ సతీష్ తెలిపారు.

## అంధకారంలో ఓ కాలనీ
### వర్షాకాలం ప్రారంభమైతే చాలు ఇండ్లలోకి పాములు

**లోకేశ్వరం జూన్ 1 (నిఘా న్యూస్)**
మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలో వీధి దీపాలు లేక ఓ కాలనీ అంధకారంలో ఉంది. అసలు వర్షాకాలం పక్కనే కుంట రోజు పాములు వస్తున్నాయని కానీ వాసులు వాపోతున్నారు. ఇకనైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. వర్షాకాలం ప్రారంభమైన నుండి ఇప్పటివరకు అంధకారంలో ఉన్న కాలనీ పట్టించుకోరా అని ప్రశ్నించారు. అధికారులు స్పందించి వీధిదీపాలతో పాటు ఇండ్ల ముందు ఉన్న కుంటను పూడ్చివేయాలని. కాలనీవాసులు వాపోతున్నారు.



## నేడు పోటు ప్రసాద్ స్మారక స్తూపావిష్కరణ
### హాజరు కానున్న పువ్వాడ

**ఖమ్మం జూన్ 1(నిఘా న్యూస్)**
అమరజీవి భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ స్మారక స్తూపావిష్కరణ సోమవారం నిర్వహించనున్నట్లు సిపిఐ ఖానాపురం హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ నేడొక ప్రకటనలో తెలిపారు.సుదీర్ఘ కాలం పాటు కమ్యూనిస్టులో పనిచేసి పలు ఉద్యమాలకు నాయకత్వం వహించిన పోటు ప్రసాద్ స్మారక స్తూపాన్ని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ శాసన సభ్యుడు పువ్వాడ నాగేశ్వరరావు ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు,జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్,మహ్మద్ సలాం, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ తదితరులు పాల్గొంటారని ఖానాపురం హవేలీ ఏరియా సిపిఐ మహాసభ ఈనెల రెండున సోమవారం పాత మమత మెడికల్ కళాశాల రోడ్డులోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో జరుగుతుందని ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర, జిల్లా,నగర నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.




## నూతన విధానంతో రేషన్ బియ్యం పంపిణీ
### తిరుపతి తెలుగుదేశం నాయకురాలు రేవతి



**తిరుపతి జూన్ 1(నిఘా న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం చౌక దుకాణాలలో రేషన్ బియ్యం పంపిణీ సమయాలను తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సౌకర్యవంతంగా మార్చడం జరిగిందని తిరుపతి 38వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు రేవతి తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చౌక దుకాణాలలో రేషన్ బియ్యం పంపిణీ లో నూతన విధానం అమలు తీసుకొచ్చింది జూన్ ఒకటో తేదీ నుండి ఈ నూతన విధానం అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం తిరుపతి 38వ డివిజన్ లోని చౌక దుకాణాల్లో ఆ డివిజన్ టిడిపి అధ్యక్షులు రేవతి ఆధ్వర్యంలో నూతన విధానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ చౌక దుకాణాలలో రేషన్ బియ్యంకేవలం కొన్ని రోజులు మాత్రమే పంపిణీ చేసేవారని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డ్ ఇన్ చార్జ్ కరణం 38 వార్డు జయప్రద సందీప్ వార్డ్ జనరల్ సెక్రెటరీ సంతోష్ హేమలత శ్రీనివాసులు పాల్గొన్నారు..

## శ్రీనగర్ కాలనీలో మైసమ్మ కళ్యాణం



రామంతాపూర్ జూన్ 1 (నిఘా న్యూస్)
రామంతపూర్ శ్రీనగర్ కాలనీలోని శ్రీ సవారి మైసమ్మ పోచమ్మ దేవాలయంలోని స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆదివారం జరిగిన స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ఈ సందర్భంగా జరిగిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు శాబత్ వెంకట రామకృష్ణ, సత్యనారాయణ, గోపాల్, సతీష్, ముత్తు స్వామి,శ్రీనివాస్, మధు, శేఖర్, శ్రీనివాస్, రఘు, ప్రవీణ్,రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఫిక్ ,వలపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,జలీల్ పాషా,సందీప్,పెంటయ్య,జంగారెడ్డి,ముత్యాల జంగయ్య, జంగయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ టిఎల్ స్థలంలో రియల్ ఎస్టేట్ డ్రైనేజీ కాలువలు



**మోత్కూరు జూన్ 1(నిఘా న్యూస్)**
మోత్కూర్ పట్టణ కేంద్రంలోని భువనగిరి రోడ్డుకు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ప్రక్కన అనుకోని ఉన్న ప్రభుత్వ భూమిని గతంలోనే దళిత సంఘాలు పోరాడగా, 2018 సంవత్సరంలో అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం గత ప్రభుత్వం కోసం రూ.50 లక్షలు కేటాయించి భూమి పూజ కూడా చేశారని దాసరి తిరుమలేష్ అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఈ భూమి సర్వే నెంబర్ చెరువు శిఖం లో చూపిస్తుందని,ఎఫ్.టి.ఎల్ లో ఉందని శాశ్వత నిర్మాణాలు నిర్మించొద్దని అధికారులు నిర్మాణ పనులను ప్రారంభించకుండానే ఆపివేశారని తెలిపారు.ఈ స్థలం మధ్యలో నుండి అడ్డదిడ్డంగా ఇష్టానుసారంగా, కమర్షియల్ రియల్ వెంచర్ల కోసం మున్సిపాలిటీ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకస్తూ వెంటనే పనులు ఆపాలని మోత్కూర్ మున్సిపాలిటీ కమిషనర్ సతీష్ కు సమాచారం అందించమన్నారు. ఈ విషయమై కమిషనర్ సానుకూలంగా స్పందించి సోమవారం పరిశీలిస్తామని అన్నారని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ నేతల భూమి పూజ



**హత్నూర జూన్ 1 (నిఘా న్యూస్)**
మండలంలోని ఎల్లమ్మ గూడెం గ్రామంలో ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి ఇంటికల నెరవేరుస్తుందని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరే కృష్ణ, గుర్రం మల్లేశం, కాంగ్రెస్ జిల్లా నాయకులు దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొండాల వెంకటేశం, టిపిసిసి మైనార్టీ నాయకులు హకీమ్, శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వరిగుంతం కృష్ణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**హత్నూర జూన్ 1 (నిఘా న్యూస్)**
మండల పరిధిలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000- 2001 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు ఘనంగా జరుపుకున్నారు. అప్పట్లో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను శాలువా మెమెంటో ల తో సత్కరించారు. ఎవరెవరు ఏ ఏ రంగాలలో స్థిరపడ్డారో పంచుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉత్సాహంగా జరుపుకున్నారు.

## రేషన్ షాపులను పున: ప్రారంభించిన మంత్రి



**కొలిమిగుండ్ల జూన్ 1 (నిఘా న్యూస్)**
బనగానపల్లె పట్టణంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదివారం నాడు పర్యటించారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రేషన్ షాపులను పున : ప్రారంభించారు. నెలలో 15 రోజులు రేషన్ దుకాణాలలో లబ్ధిదారులకు రేషన్ బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను కూడా పంపిణీ చేస్తారని ఈ అవకాశాన్ని బనగానపల్లె నియోజకవర్గం లోని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలనీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రేషన్ డీలర్లు టిడిపి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అవుకులో రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభం



**అవుకు జూన్ 1 (నిఘా న్యూస్)**
అవుకు మండలంలోని రామాపురం గ్రామం లో ఉన్న రెండవ రేషన్ షాపు వద్ద బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఎడమకంటి ఉగ్రసేనారెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. రేషన్ షాపులలో బియ్యంతో పాటు లబ్ధిదారులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఎడమకంటి ఉగ్రసేనారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్ రామకృష్ణారెడ్డి, పుల్లయ్య, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోల్ తండాలో ఘనంగా బంగారు మైసమ్మ జాతర



**అనంతగిరి జూన్ 1 (నిఘా న్యూస్)**
మండల పరిధిలోని పాత గోల్ తండ కొత్త గోల్ తండా మిట్య తండా గ్రామాలలో బంగారు మైసమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంగారు మైసమ్మ జాతరకు రాష్ట్ర బీసీ నాయకులు తూనం వెంకటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి కుంకుమ పసుపు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఘనంగా కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు



**మోత్కూర్ జూన్ 1(నిఘా న్యూస్)**
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం మోత్కూర్ అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ రాష్ట్రంలో పేద ప్రజలకు ఎలాంటి కష్టసుఖాలు వచ్చిన ముందుండే నాయకులలో రాజగోపాల్ రెడ్డి ఒకరని అన్నారు. పేద ప్రజల గుండెల్లో నిలిచే ప్రజా నాయకుడు రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ప్రజల మధ్యలో జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ నూనెముంతల విమల, వెంకటేశ్వర్లు,మాజీ మార్కెట్ చైర్మెన్ వల్లంబట్ల పూర్ణచందర్ రావు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు,మధుసూదన్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి జినుకల కనకయ్య, టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్,మాజీ సర్పంచులు అంతటి నరసయ్య,తండా సత్తయ్య, తీగల నరసింహారెడ్డి, మహిళా విభాగం నాయకురాలు ముద్దం జయశ్రీ,కురిమిళ్ళ ప్రమీల,మెంట నగేష్,నిమ్మల శ్రీనువాస్ యాదవ్,ఎరిసానిపల్లి సందీప్,అవిశెట్టి కిరణ్,కస్తూరి వీరస్వామి, బత్తిని శేఖర్ పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

## పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి



**పెబ్బేరు జూన్ 1 (నిఘా న్యూస్)**
మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని,మైనర్ బాలబాలికలు బైకులు, ఇతర వాహనాలను నడిపితే ఉపేక్షించేది లేదని, ఆయా వాహనాలపై కేసులు నమోదు చేసి సీజ్ చేస్తామని ఆదివారం ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు స్కూటీలు. బైకులు ఇవ్వడం మానుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. 18ఏళ్లలోపు బాల బాలికలంతా బైకులు, స్కూటీల రైడింగ్‌కు దూరంగా ఉండాలని, ప్రమాదాల నివారణ లక్ష్యంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. 18 ఏళ్లు దాటిన యువతీ, యువకులంతా తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సును పొందాలని, వాహనాలు నడిపే సమయంలో రికార్డులు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ప్రమాదాల నివారణ కోసమే పోలీసులు పని చేస్తున్నారని, వాహనదారులు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించవద్దని అన్నారు. సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 6వ తేదీడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



**పటాన్ చెరువు జూన్ 1 (నిఘా న్యూస్)**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని రామేశ్వరంబండ వీకర్ సెక్షన్ కాలనీలో ఈ నెల 6వ తేదీన నిర్వహించ తలపెట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందించిన అంబేద్కర్ కమిటీ సభ్యులు,
గ్రామ ప్రజలు. భవిష్యత్తు తరాలకు మహనీయుల ఆశయాలను అందించాలన్న లక్ష్యంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## మధిర తాహశిల్దార్ రాంబాబు



**మధిర జూన్ 1(నిఘా న్యూస్)**
భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశిల్దార్ రాళ్ళబండి రాంబాబు సూచించారు. ఆదివారం మధిర తాహశిల్దార్ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. భూ భారతిలో భాగంగా ఈ నెల 3 నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. తహశిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు మధిర మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగుతాయని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సదస్సులు జరుగుతాయని చెప్పారు. జూన్ 3వ తేదీన జలిముడి,మల్లారం,రొంపిమళ్ల,4 ఎండపల్లి, సిరిపురం,5 వంగవీటి, మునగాల,6 ఆత్కూర్, మాటూరు, 9నాగవరప్పాడు, సిద్దినేనిగూడెం,10 నక్కల గర్భ,దిగుడుపాడు,11 మధిర, ఇల్లందులపాడు,12 తొండల గోపవరం , తోర్లపాడు,13 అంబరు పేట,నిదానపురం,16 రాయపట్నం, ఇల్లూరు,17 చిలుకూరు, ఖమ్మంపాడు,18 మడుపల్లి,దెందుకూరు గ్రామాల్లో సదస్సులు ఉంటాయని వెల్లడించారు. రైతులు తమ భూసమస్యలను రెవెన్యూ సదస్సులకు హజరయ్యే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. భూభారతి నూతన చట్టం ద్వారా ఫిర్యాదు అందిన తరువాత గ్రామాల్లో విచారణ చేపట్టిన అనంతరం భూసమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

# గోపాల్ నగర్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి



**మల్కాజ్గిరి జూన్ 1(నిఘా న్యూస్)**
మల్కాజిగిరి, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ కాలనీవాసులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గోపాల్ నగర్ కాలనీలో డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సరఫరా తో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు గోపాల్ నగర్ కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారుల తో మాట్లాడి గోపాల్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గోపాల్ నగర్ కాలనీ వాసులకు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్, గోపాల్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణకుమార్, కార్యదర్శి నాగేష్, సలహాదారులు డి. ఎస్. ఎన్. రాజు, వరసిద్ధి వినాయక ఆలయ చైర్మన్ ఉమామహేశ్వర్, కార్యదర్శి మధుసూదన్, కృష్ణమూర్తి వినోద్ నాగేశ్వరరావు రాజేంద్ర కుమార్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి తహసిల్దార్ మురళి గౌడ్



**పెబ్బేరు జూన్ 1 (నిఘా న్యూస్)**
పెబ్బేరు మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రతిరైతు వినియోగించుకోవాలని పెబ్బేరు తహసీల్దార్ మురళీ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భూభారతిలో భాగంగా ఈ నెల 3 నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఉన్నటువంటి భూ సమస్యల పరిష్కారానికి గాను జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. పెబ్బేరు మండలంలో ఆయా గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులో రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు ఇచ్చి పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు రెవెన్యూ సదస్సులో పాల్గొనాలని తహసీల్దార్ మురళి గౌడ్ విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్, డీప్యూటీ తహసీల్దార్ వారి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయని చెప్పారు.

## మీర్పేట్ లో కమీషనర్ తో కలిసి పర్యటించిన చల్లా



**బాలాపూర్ జూన్ 1 (నిఘా న్యూస్)**
మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని గౌతమ్ నగర్, ఆదిత్య నగర్, టీఆర్ఆర్ టౌన్ షిప్, సాయి నగర్, ఎన్ బీ ఆర్ కాలనీ, లలితా నగర్, విజయ్ హోమ్స్, రాఘవేంద్ర నగర్ కాలనీలలో కార్పొరేషన్ కమీషనర్ జ్ఞానేశ్వర్ తో కలిసి టఫ్ఐడీసీ ఛైర్మెన్ చల్లా నర్సింహారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, రోడ్లు, డ్రైనేజీ లైన్లు ఎక్కడెక్కడ అవసరమో గుర్తించారు. త్వరలో అధికారులతో మాట్లాడి అభివృద్ధి పనులు, మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, మీర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మీర్పేట్ మాజీ ఎంపీటీసీ దశరథ, మాజీ సర్పంచ్ పాండు గౌడ్, వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తీగల సాయినాథ్ రెడ్డి, చల్లా కవిత బాల్ రెడ్డి, బైగళ్ల బాలమణి , రాఘవేంద్ర కాలనీ ఫేస్ వన్ వెంకటరెడ్డి, రాఘవేంద్ర కాలనీ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, రాఘవేంద్ర కాలనీ ఫేస్ టు బాలరాజు, న్యూ గాయత్రి నగర్ ప్రెసిడెంట్ సాంబశివరావు, సెక్రెటరీ ప్రభాకర్ రావు, కుమారు రాజేశ్వరరావు, శ్రీధర్ కాలనీ ప్రెసిడెంట్ లింగారెడ్డి, మల్లారెడ్డి, దేవి గాయత్రి నగర్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, సురేందర్, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణ దిశగా పయనిద్దాం

**తెలంగాణ ఉద్యమకారుడు దామరోజు వీరాచారి**



**హైదరాబాద్ జూన్ 1(నిఘా న్యూస్)**
జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అసువులు బాసిన అమరులను స్మరిస్తూ బంగారు తెలంగాణ దిశగా పయనిద్దామని తెలంగాణ ఉద్యమకారుడు దామరోజు వీరాచారి అన్నారు. ఈ సందర్భంగా చారి మాట్లాడుతూ 2014లో ఆంధ్ర రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టింది. 2014 మార్చి 1న బిల్లును రాష్ట్రపతి ఆమోదించగా 2014 జూన్ 2న దేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించిందని 1200 మంది ఆత్మబలిదానం ఎంతోమంది ఉద్యమకారుల కష్టం ఫలించిన రోజు జూన్ 2 అని అన్నారు. అవమానాలు , అసమానతలు అంతం చేస్తూ ఆత్మగౌరవ ఉద్యమమే ఊపిరిగా 60 ఏళ్ల కల సహకారం అవడంలో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ , స్ఫూర్తితో సాధించుకున్న స్వరాష్ట్రంలో ఆర్థిక సమానత్వం, స్వావలంబన దిశగా సాగిపోతూ బంగారు తెలంగాణ దిశగా పయనిద్దామని అన్నారు.

## బెల్లంకొండలో రేషన్ పంపిణీ ప్రారంభం



**బెల్లంకొండ జూన్1 (నిఘా న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ సారధ్యంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా అన్ని చోట్ల చౌక దుకాణాలు ఘనంగా ప్రారంభించారు. చ ం ద్రా జు పా లె ం గ్రామంలో ఆదివారం రేషన్ షాపును మండల బిసి సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ప్రారంభించారు. లబ్ధిదారులకు రేషన్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెల 15 రోజుల పాటు డీలర్ల నుంచి రేషన్ అందించే విధంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు హర్షిస్తున్నారన్నారు. ఉదయం 8 గంటల నుంచి అందుబాటులో ఉంటారని వెల్లడించారు. 65 ఏళ్లు దాటిన వారికి దివ్యాంగులకు ఇంటి వద్ద కే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, తమ్మిశెట్టి వెంకటగిరి మణికంఠ డీలర్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు



**తిరుపతి జూన్ 1(నిఘా న్యూస్)**
రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందిస్తామని మంత్రి పార్థసారధి చెప్పారు. 2014లో సీఎం చంద్రబాబు హయంలో 21వేల అక్రిడిటేషన్ కార్డులు అందిస్తే, గత ప్రభుత్వం కేవలం 12 వేలు మాత్రమే ఇచ్చిందని మంత్రి చెప్పారు. అర్హులైన అందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వాలనే ఉద్దేశంతో మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ప్రభుత్వం నియమించిందని, పూర్తిగా అధ్యాయనం చేసిన తరువాత ఈ క్యాబినేట్ లో గానీ, వచ్చే క్యాబినేట్ లోని చర్చించి వీల్కైనంత త్వరగా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.



**తక్కువ నీటితో అధిక ఉత్పత్తిని అందించే కమలా బ్రాండ్ రైస్ విత్తనాలను సృష్టించిన సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సత్యేంద్ర కుమార్ ను హైదరాబాద్ లోని అపర్ణ అల్టియస్ కమ్యూనిటీ మిత్రులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పందెం దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.**
**హైదరాబాద్ జూన్ 1 (నిఘా న్యూస్)**



# డీలర్లకు తలనొప్పిగా మారిన రేషన్ పంపిణీ

## కేంద్రం ఆదేశాల మేరకు మూడు నెలల ఒకేసారి బియ్యం పంపిణీ
## ఒకేసారి స్టాక్ వస్తుండడంతో భద్రపరచడంలో తలెత్తుతున్న ఇబ్బందులు

**అంబర్ పేట జూన్ 1(నిఘా న్యూస్)**
పౌరసరఫరాల శాఖ అంబర్ పేట సర్కిల్ పరిధిలో అమలు చేస్తున్న మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీ ఇక్కడి డీలర్లకు తలనొప్పిగా మారింది. వాతావరణ ప్రతికూల పరిస్థితులతో, కేంద్రం ఆదేశాల మేరకు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన సన్నబియ్యాన్ని అందజేయడానికి పౌరసరఫరాల శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ముందస్తుగా నైరుతి రుతుపవనాలు రావడం, పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలను దృష్టిలో పెట్టుకుని మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా రేషన్ షాపుల ద్వారా ఫోర్టిఫైడ్ రైస్‌తో పాటు పంచదార, గోధుమలు కూడా పంపిణీ చేస్తున్నారు. ఆదివారం నుండి అంబర్ పేట సర్కిల్ పరిధిలోని అన్ని చౌక ధరల దుకాణాల డీలర్లు లబ్ధిదారులకు వచ్చే మూడు నెలలకు సంబంధించిన బియ్యం పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ పంపిణీ చేయనున్నారు. ఇదిలా ఉండగా ఒకే నెలలో మూడు నెలల సరుకులు పంపిణీ చేస్తుండడంతో డీలర్లు ఒక కార్డు దారుడికి సంబంధించి మూడుసార్లు వేలిముద్రలు తీసుకోవాల్సి వస్తుంది. దీంతో డీలర్ ఒక కార్డుదారుడికి రేషన్ ఇవ్వడానికి 20 నిమిషాల సమయం తీసుకుంటుంది. వేలిముద్రలు తీసుకుని సమయంలో తరచూ బయోమెట్రిక్ మిషన్ లు మొరాయిస్తుండడంతో డీలర్లు, కార్డుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో సాఫ్ట్ వేర్ సమస్యను పరిష్కరించడంతో పాటు బ్లూ టూత్ మిషన్ విషయంలో సడలింపు ఇవ్వాలని, ఒక కుటుంబానికి చెందిన బియ్యం ఒకేసారి పంపిణీ చేసే విధంగా వెసులుబాటు కల్పించాలని డీలర్లు కోరుతున్నారు. ఈ-పాస్, ఎలక్ట్రానిక్ కాంటాక్టు బ్లూటూత్ లింక్ తొలగిస్తే



పంపిణీ సులభమవుతుందని వారు సూచిస్తున్నారు. అదేవిధంగా మూడు నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకేసారి ఇవ్వడం ద్వారా వాటిని నిల్వ చేయాలంటే ఇబ్బందులు తలెత్తుతాయని రేషన్ డీలర్లు అంటున్నారు. సన్నబియ్యం పంపిణీ చేస్తుండ టంతో 90 శాతానికి పైగా లబ్దిదారులు బియ్యం తీసుకె ళ్తున్నారని, వీటిని పంపిణీ చేయడానికే 2 సార్లు లోడ్ తీసుకొస్తున్నామని చెబుతున్నారు. ఇప్పుడు 3 నెలలకు సంబంధించి బియ్యం నిల్వ చేయడానికి మరో చోట ఇండ్లు అద్దెకు తీసుకోవాల్సి దుస్థితి ఏర్పడిందని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే కమీషన్ ఒక రూమ్ అద్దె, ఇతర ఖర్చులకే సరిపోవడం లేదని, ఇప్పుడు బియ్యం నిల్వ కోసం మరో ఇల్లు అద్దెకు తీసుకుంటే ఆర్థిక భారం మీద పడుతుందని వారు వాపోతున్నారు.

అలాగే తూకం వేయడానికీ సహాయకుల సంఖ్య పెంచుకోవాల్సి ఉంటుందని, దీంతో వారికి జీతభత్యాలు ఇవ్వడం ద్వారా తాము తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుందని వారు చెబుతున్నారు.

# స్టేడియం నిర్మాణాన్ని అడ్డుకుంటున్న కాంగ్రెస్

## కాంగ్రెస్ ను ఓడించడంతో కక్ష కట్టిన నేతలు
## దమ్ముంటే మినీ స్టేడియం నిర్మించండి
## *బిఆర్ఎస్ హయాంలో 10 కోట్లు మంజూరు చేయించిన కౌశిక్ రెడ్డి*
## బిఆర్ఎస్ నేత కొలిపాక సమ్మయ్య

**హుజురాబాద్ జూన్1(నిఘా న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం 10 కోట్లు ఎగవేసేందుకే 10 లక్షల వాకింగ్ ట్రాక్ నిర్మించే కుట్ర పన్నింది, దమ్ముంటే మినీ స్టేడియం నిర్మించాలని కొలిపాక సమ్మయ్య బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. హుజురాబాద్ కు మినీ స్టేడియం రాకుండా అడ్డుకుంటున్న అధికార పార్టీ నేతలు,గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎం ఎల్ సి గా.విప్ గా పనిచేసిన ప్రస్తుత బి ఆర్ ఎస్ పార్టీ ఎం ఎల్ ఏ పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారుల భవిషత్తును ప్రజల ఆరోగ్యలను దృష్టిలో పెట్టుకొని అంతర్జాతీయ ప్రమాణాలతో పట్టణంలోని హైస్కూల్ మైదానంలో మినీ స్టేడియనికి రూపకల్పనచేసి గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి 10 కోట్లు మంజూరు చేయించడం జరిగింది. కానీ ఈ ప్రాంత అభివృద్ధి ఇష్టం లేని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు 10 లక్షలతో వాకర్స్ ట్రాక్ ఏర్పాటు చేసి మినీ స్టేడియం ఏర్పాటును అడ్డుకునే కుట్రలు చేస్తున్నారని బిఆర్ఎస్



నాయకుడు ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య మండిపడ్డారు. ఈ ప్రాంత క్రీడాకారులు ప్రజలు స్టేడియం నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇక్కడ పోటీచేసి ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్ బాబు తనను తిరస్కరించిన ఈ ప్రాంత ప్రజలపై కక్ష తీర్చుకొనేందుకు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని సమ్మయ్య విమర్శించారు . అధికార పార్టీలో ఉండి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా వున్న ప్రణవ్ బాబుకి చేతనైతే మినీ స్టేడియనికి మంజూరైన 10 కోట్ల రూపాయలను ప్రభుత్వం నుండి విడుదల చేయించి స్టేడియాన్ని నిర్మించేందుకు కృషి చేయాలిగాని ఓట్ల రాజకీయాలు చేయడమెందుకని సమ్మయ్య ఎద్దేవా చేశారు. అయిన రాబోయే ఎలాంటి ఎన్నికల్లో అయిన ఈ ప్రాంతంలో ఎగిరేవి బిఆర్ఎస్ జెండాలేనని సమ్మయ్య ముదిరాజ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# గురుకులాల మూసి వేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

## దళిత విద్యార్థులను అవమాన పరిచిన గురుకుల కార్యదర్శి పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి
## డిబిఎఫ్ రాష్ట్ర -ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

**హనుమకొండ జూన్ 1 (నిఘా న్యూస్)**



దళిత విద్యార్థులు పాష్ సొసైటి నుండి రాలేదని వాళ్ళ బాత్ రూమ్ లు,రూమ్ లను పిల్లలే క్లినింగ్ చేసుకొవాలని అవమానపరిచి తన అగ్రకుల స్వభావాన్ని చాటిన గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణిని వెంటనే సస్పెండ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం అయన మాట్లాడుతూ ఇటీవల ప్రిన్సిపాల్‌ల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులను కులం పేరుతో అవమానపర్చడమే కాకుండా బానిసల కంటే హీనంగా అవమానపర్చడం తగదన్నారు. తన క్లినింగ్ ఆదేశాలను ప్రశ్నించే తల్లిదండ్రులు, పిల్లలు పై చర్యలు తీసుకోవాలని హూకుం జారిచేయడం సిగ్గు చేటన్నారు. ముందుగా తన కార్యాలయంలో తన బాత్ రూమ్ లను క్లిన్ చెసుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. తన వాఖ్యాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికె గురుకుల బోధనలో, అహారంలో నాణ్యత కరువైనదన్నారు. దళిత విద్యార్థులను అవమాన పరిచిన కార్యదర్శి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలన్నారు. విద్యార్థులు లేరనే సాకుతో 12 గురుకుల కళశాలలను మూసి వేయడాన్ని ఉపసంహరించు కొవాలన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీని... తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి



## మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు

**వరంగల్ జూన్ 1 (నిఘా న్యూస్)**
మూడు తరాల స్వాతంత్ర్య ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి, తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన నిఖార్సైన తెలంగాణ పోరాట యోధుడు,మాజీ మంత్రివర్యులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణా జాతిపితగా ప్రకటించాలని మాజీ శాసనసభ్యులు, వరంగల్ ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడు, బిజెపి జాతీయ నాయకుడు వన్నాల శ్రీరాములు డిమాండ్ చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హంటర్ రోడ్ లోని బీసీ నేత విద్యార్థుల హాస్టల్ లో జరిగిన కార్యక్రమంలో శ్రీరాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన బాపూజీ విగ్రహాల వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చింది. అందులో భాగంగా బీసీ నేత హాస్టల్లోని బాపూజీ విగ్రహం వద్ద ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వాల్ పోస్టర్ ను వన్నాల శ్రీరాములు ఆవిష్కరించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కన్వీనర్ మెండు రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వన్నాల శ్రీరాముల తో పాటు,ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సమ్మారావు,వరంగల్ అర్బన్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి దాసరి ప్రేమ్ సాగర్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు వన్నాల భాస్కర్, గజ్జల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అమర్ హై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఫాదర్ ఆఫ్ నేషన్గా ప్రకటించాలని,అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించాలని,బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బుద్ధవనంను సందర్శించిన థాయిలాండ్ బౌద్ధ భిక్షువులు



**నాగార్జున సాగర్ జూన్ 1 (నిఘా న్యూస్)**
నాగార్జునసాగర్ లోని బుద్ధ వనంను థాయిలాండ్ దేశపు బౌద్ధ బిక్షువులు అంతర్జాతీయ నటులు, సిద్ధార్థ గౌతమ పాత్రధారి గగన్ మాలిక్ ఆధ్వర్యంలో ఆదివారం సందర్శించారు. నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన బుద్ధవనం మహా స్తూపంలో 2022 నవంబర్ 29వ తేదీన బుద్ధుని ధాతువులను ఇండోనేషియా దేశం నుంచి తీసుకువచ్చి బహుకరించిన మహాభాగ్యం గగన్ మాలికే దక్కుతుంది. మరల ఆదివారం థాయిలాండ్ కు చెందిన బౌద్ధ బిక్షువులు గుల్బర్గా ను సందర్శించిన అనంతరం వారితో పాటు కలిసి నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ పాదాలు వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యానవనం,స్థూపవనాలను సందర్శించి మహాస్తుభంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. వీరితోపాటు బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, బుద్ధ వనం మేనేజర్ స్థపతి శ్యాంసుందర్రావు తదితరులు ఉన్నారు.

# యువతను మోసం చేస్తున్న ప్రభుత్వాలపై ఉద్యమిద్దాం

## ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర

**వలిగొండ జూన్ 1(నిఘా న్యూస్)**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ యువతను మోసం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమిద్దామని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని లబ్ధిదారులకు ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు పిలుపునిస్తామని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఏఐవైఎఫ్ వలిగొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ నరేంద్రమోదీ అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాధకరమని, దేశాన్ని 100 సంవత్సరాలు వెనక్కి తీసుకొనేలా ఆర్ఎస్ఎస్ విధానాలతో పాలించడానకి ఎన్డీఏ ప్రభుత్వం నీచ కుటిల రాజకీయాలకు తెరలేపారని, ఈ విధానాలను దేశ యువత, పౌరులు తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. దేశ పౌరులకు అందించాల్సిన సంక్షేమ ఫలాలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మోడీ అంటే కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేసి ఊడిగం చేసే ప్రధాని అని, ప్రధాని బాధ్యతను సైతం దుర్వినియోగం చేసే చరిత్ర హీనుడని వారు ధ్వజమెత్తారు. దేశంలో కార్పోరేట్ సంస్థలు దేశ అభివృద్ధి కన్నా వారి స్వలాభ ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారే తప్ప, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదన్నారు. ఈ



కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు, కార్యదర్శి మారోజు నర్సింహ చారి, సుద్దాల సాయి కుమార్, నేతలు మేడి దేవేందర్, మామిడికాయల నరేష్, పబ్బు కార్తీక్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

# పామాయిల్ కూలీలకు తుమ్మల తీపి కబురు

## పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్ కు 50శాతం రాయితీ
## హార్టికల్చర్ ద్వారా దరఖాస్తు చేయాలన్న మంత్రి

**దమ్మపేట జూన్ 1 (నిఘా న్యూస్)**
పామాయిల్ కూలీలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీపి కబురు అందించారు. దమ్మపేట మండలానికి చెందిన పామాయిల్ కూలీలు ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. పామాయిల్ గెలలు కోసేందుకు అవసరమైన ఫైబర్ హార్వెస్టర్ గడల కోసం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల స్పందిస్తూ హార్టికల్చర్ శాఖ ద్వారా దరఖాస్తు చేస్తే 50 శాతం రాయితీపై గడలు(పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్) అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పామాయిల్ కూలీలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

